


18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ప్రకాశం | బాపట్ల
బుధవారం 25 సెప్టెంబరు 2024 పేజీలు 8

## గుండ్లకమ్మను విస్మరించిన గత పాలకులు

విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



8లో...




8లో...

## కార్మికుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

ఉచిత మెగా వైద్య శిబిరంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



## జడ్పీహెచ్ స్కూల్‌కి ఓడరేవు చీరాల విద్యార్థుల వితరణ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల వరద ప్రభావిత ప్రాంత ప్రాథమిక పాఠశాలలైన ఎంపీపీఎస్ పెసర్లంక, పెద్దలంక పాఠశాలల యందు చదువుతున్న విద్యార్థుల కుటుంబాలకు చీరాల ఓడరేవు జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులుచే బియ్యం, నిత్యవసర సరుకులు అందచేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఓడరేవు ఉపాధ్యాయులు షేక్ ఇలియాజుద్దీన్,పి నారాయణ,ఎమ్మెస్ మీర్జాన్,పి వెంకట్, ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎస్.కె మహబూబ్ బాషా,ఉపాధ్యాయులు వి సురేష్ కుమార్,పి శేఖర్ బాబు, సత్యనారాయణ,టి శ్రీనివాసరావు జడ్పీహెచ్ఎస్ ఓడరేవు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజంపట్ల స్పృహ కలిగి వుండాలి



నగరం, మేజర్‌న్యూస్: విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా సమాజంపట్ల స్పృహ కలిగి సమాజ సేవకు సంసిద్ధులుగా వుండాలని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి అన్నారు. మంగళవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు కళాశాల ప్రాంగణం ఎప్పుడూ పచ్చదనం ఉట్టిపడే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ సేవా భావం ఉన్న ప్రతి విద్యార్థి యొక్క వ్యక్తిత్వాన్ని, నడవడికను మెరుగుపరుస్తుందన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బుచ్చయ్యచౌదరిని సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మన్నెం వెంకటశివయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఉత్పత్తి, నికరాదాయం దిశగా రైతన్నలకు ప్రోత్సాహం




నగరం, మేజర్‌న్యూస్ : రైతులు తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తి, నికరాదాయం దిశగా వ్యవసాయ శాఖాధికారులు రైతులను ప్రోత్సహిస్తూ సాగుచేస్తున్న పంటపై అవగాహన కల్పించారు. మంగళవారం మండల కేంద్రమైన నగరంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు పాల్గొని మాట్లాడుతూ విత్తనశుద్ధి పాటిస్తూ, రోగ నిరోధక శక్తివున్న రకాలను ఎంచుకొంటూ వరిలో పురుగులు, తెగుళ్ళు వుంటే వాటి నివారణకు సస్యరక్షణ చర్యలు ఎలా తీసికోవాలో వివరించారు. మురుగునీరు బయటికి పంపే విధంగా చర్యలు చేపట్టి చీడపీడల నుంచి విముక్తి పొందాలన్నారు. అనంతరం పూడివాడ గ్రామంలోని పొలాలను వారు పరిశీలించి రైతులకు తగు సూచనలు అందజేశారు. తొలుత అధికారులు గ్రామాల్లోని పంట పొలాలను సందర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాసరావు, వీఏఏ కె. భూదేవి, తెలుగుదేశం నాయకులు లుక్కా గుడారంకయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ఇది మంచి ప్రభుత్వం.. ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ప్రభుత్వం పలు హామీలను అమలు చేసిందని ఇది మంచి ప్రభుత్వం అనే నినాదంతో ముఖ్యమంత్రి ఇచ్చిన స్ఫూర్తి, ఆదేశాల మేరకు ప్రజలతో మమేకమై కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని, అలాగే ప్రభుత్వం రైతు సోదరుల మేలు కొరకు పొలం పిలుస్తోంది అనే కార్యక్రమం నిర్వహిస్తోందని సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల నియోజకవర్గ శాసనసభ సభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రతి మంగళవారం బుధవారం చేపట్టిన పొలం పిలుస్తుంది అనే కార్యక్రమంలో భాగంగా బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలో పాల్గొని పొలం పిలుస్తుంది పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, గ్రామ సర్పంచ్ రాజేష్, రజిని, రామకృష్ణ, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఉండి ఎమ్మెల్యేపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: ఆర్థిక క్రిమినల్ నేర చరిత్ర కలిగినటువంటి పశ్చిమగోదావరి జిల్లా ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు ఈనెల 21న కాళ్ల మండలం ఏలూరుపాడు గ్రామంలో నాగేంద్ర స్వామి పుట్టను దర్శించుకోవడానికి వెళ్లి అక్కడ రోడ్డుపై కట్టి ఉన్న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్స్ ను ఉద్దేశపూర్వకంగా అవమానించే రీతిలో స్వయంగా చించి పారవేయడమనే విష సంస్కృతిని ప్రోత్సహించడాని బాపట్ల జిల్లా రేపల్లె న్యాయవాదులు ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించారు. మంగళవారం రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్లో రఘురామ కృష్ణంరాజుపై దేశద్రోహ చట్టం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమో దు చేయా లని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రపంచ మేధావి స్వాతంత్ర సమరయోధుడు రాజ్యా ంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానపరిచిన ఉండి శాసనస భ్యుల పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుమోటోగా కేసు నమో దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభు త్వ న్యాయవాది దారం సాంబశివరావు జైభీమ్ యాక్సెస్ జస్టిస్ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ, న్యాయ వాదులు కర్రా ప్రతాప్, గుమ్మడి కుమార్ బాబు, యడ్ల గోపిరాజు, దళిత ప్రజాసంఘాల నాయకులు చెరుకూరి లక్ష్మణరావు, వాగో లు రమేష్ మాల యువసేన కార్యదర్శి రమణ పాల్గొన్నారు.

## ప్రసాదంలో కల్తీ నెయ్యి మిశ్రమానికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి కి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది బాపట్ల జనసేన పార్టీ. పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డు అపవిత్రం అయిన దరిమిలా ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మద్దతుగా బాపట్ల జనసేన నాయకులు మంగళవారం బాపట్ల పాత బస్టాండ్ సెంటర్ నందు వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారి 101 గోవింద నామాలతో ప్రార్థించడం జరిగింది. ప్రార్థన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి అన్న ప్రసాదం,లడ్డూలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వుతో తయారయ్యే నెయ్యను కలపడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండలం అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల జనసేన నాయకులు కారుమూరి అంజినేష్, మాదాసాని బాలాజీ, జనసేన పార్టీ వీర మహిళలు కత్తి నాగ లక్ష్మి, బండ్రెడ్డి రజిని, పద్మజ, ఉదయలక్ష్మి, కళ,జన సైని కులు గరిగంటి శ్రీనివాసరావు, సాయిన రాంబాబు పాల్గొన్నారు.

# బీఇసీలో ఎన్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమం ను ఘనంగా నిర్వహించినారు. ముఖ్యఅతిథిగా బాపట్ల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు బి.నారాయణ భట్టు విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సేవా భావం క్రమశిక్షణ సమాజంపై అవగాహన కల్పించేందుకు నేషనల్ సర్వీస్ స్కీమ్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. విద్యార్థులు సమాజంలో ఉన్న వారిని చైతన్య పరచడంతో పాటు సమాజసేవ ను తన సేవగా భావించి దేశ భవిష్యత్తుకు పునాదులు వేయాలని తెలిపారు . కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రొఫెసర్ డి. నిరంజన్ బాబు మాట్లాడుతూ ప్రతి ఫలం ఆశించకుండా సేవా మార్గం పట్టే వారే ఎన్ఎస్ఎస్ లో వాలంటీర్ గా చేరుతారని సమాజాభివృద్ధి యే ధ్యేయంగా సేవలందిస్తున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్ ) ను 1969 సెప్టెంబర్ 24న ఏర్పాటు చేశారని తెలిపారు. గత సంవత్సరం వివిధ కార్యక్రమాలలో పాల్గొని ఉత్తమ వాలంటీర్ గా గుర్తింపు పొందిన విద్యార్థులను పతకాలతో సత్కరించారు. ఈ కార్యక్రమమునకు ఐ ఆర్ సి యస్ టీమ్ మెంబర్స్ ,అధ్యాపకులు రాజేంద్ర, ఎండి ఇస్మాయిల్ ఖాన్, వై .శృతి, విద్యార్థులు పాల్గొన్నారు.

---

# స్వచ్ఛత హి సేవ అవగాహన ర్యాలీ




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల నందు 56వ జాతీయ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు జరిగే స్వచ్ఛత హే సేవ 2024 లో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏడవ రోజున కళాశాల విద్యార్థులు, బోధన సిబ్బంది 56వ జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేటెడ్ డాక్టర్ డి డి స్మిత్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా సేవా దృక్ప థాన్ని అలవర్చుకోవాలని శారీరక పరిసరాల పరిశుభ్రతను కాపాడాలని కోరారు. తరువాత విద్యార్థులందరూ స్వచ్ఛత హి సేవ ప్లకార్డులను ప్రదర్శిస్తూ ర్యాలీగా ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ వరకు అవగాహన కల్పిస్తూ వెళ్లారు. ఈ కార్య క్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీ సర్స్ డాక్టర్ కే లావణ్య, డాక్టర్ డి విజయ్ కుమార్ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## రేపల్లె మండల స్థాయి క్రీడాకారులు ఎంపిక



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె మండల స్థాయి అండర్ 14, 17 బాల బాలికల సెలక్షన్స్ 23న బాలురకు 24న బాలికలకు మౌంట్ ఫోర్ట్ హైస్కూల్ నందు జరిగాయని ఈ ఆటల పోటీలలో వివిధ స్కూల్స్ నుండి బాలబాలికలు పాల్గొని తమ ప్రతిభను కనబరచడం జరిగిందని మండల కోఆర్డినేటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు వై రమేష్ బాబు తెలిపారు. పోటీల్లో వివిధ కేటగిరిల నుండి ప్రతిభ కనబరిచిన బాల బాలికలను మండల స్థాయిలో ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన బాలబాలికలను నియోజవర్గ స్థాయిలో ఈనెల 26వ తేదీన మౌంట్ ఫోర్ట్ హైస్కూల్ నందు జరిగే ఆటల పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు

## రహదారిలో సంచరిస్తున్న ఆవుల స్థానచలనం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రోడ్లపై సంచరిస్తున్న ఆవులను రాజీవ్ గాంధీ కాలనీ నందు ఉన్న ప్రభుత్వ భూమిలో బంధించిన ఆవులను మంగళవారం రాత్రి శ్రీశైలం దేవస్థాన గోశాలకు లేదా ఆ పరిసర ప్రాంత గోశాలకు తరలిస్తున్నట్లు తెలిపారు పురపాలక సంఘ కమిషనర్ వి. నిర్మల్ కుమార్. బాపట్ల పురపాలక సంఘ కార్యాలయం నందు నిర్వహిం చిన పత్రిక సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన రహదారుల్లో సంచరిస్తున్న ఆవులు వలన ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రాణనష్టం వాటి ల్లుతుందని వాహనదారులకు, పారిశుద్ధ్యమునకు ఆటంకం కలుగుతుందని ఆవుల యజమానులకు సమావేశం ద్వారా ప్రచారం ద్వారా నోటీసుల ద్వారా తెలిపి న నిర్లక్ష్యం వహిస్తున్న సందర్భంగా వాటిపై చర్యలకు ఆదేశించినట్లు తెలిపారు.

## శ్రీవారి భక్తులను మాత్రమే బోర్డులో నియమించాలి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తిరుమల-తిరు పతి దేవస్థానం బోర్డులో శ్రీవారి భక్తులను మాత్రమే సభ్యులుగా నియమించాలని కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాసరావు సిఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు లేఖ వ్రాశారు. మంగళ వారం భట్టిప్రోలు లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తిరుమల-తిరు పతి దేవస్థానం బోర్డు లో శ్రీవారి భక్తుల కు,సుప్రభాతం వచ్చిన వారిని, తిరు నామాలు ధరించి ఉండే వారిని, ఎలాంటి దురలవాట్లు లేని వారిని మాత్రమే నియమించాలని శ్రీనివాసరావు అన్నారు.



## కిట్స్‌లో స్వచ్ఛతా హి సేవ

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మానవజాతి మునుగుడుకు పెనుముప్పుగా పరిమణించిన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ కాలేజీ ఆవరణలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. కాలేజీ నుంచి పెద్దారవీడు గ్రామపంచాయతీ వరకు ర్యాలీ నిర్వహించి ప్రజల్లో స్వచ్ఛతాహి సేవ గురించి వివరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి.ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి.రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, కే.రాముడు, కే.కిషోర్ బాబు, ప్రసన్న మురళి, జే.రమణారెడ్డి, ఏ.అమృతవల్లి, పి.మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్.రంగస్వామి, ఎన్‌విఎస్ఎన్ అంజనీ కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## జె.ఎం.డి గౌస్‌కు సన్మానం

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక ప్రెస్ క్లబ్‌లో జే.ఐ.హెచ్ ఆధ్వర్యంలో కోవిడ్ వారియర్ జె.ఎం.డి గౌస్‌ను ఘనంగా సన్మానించారు ఎలక్ట్రికల్ బైక్ అడమ్స్ కంపెనీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌస్‌కి బొకే అందజేసి శాలువాతో జే.ఐ.హెచ్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు అష్రాఫ్ అలీ సత్కరించారు. తిరుపతిలో కోవిడ్ సమయంలో పదహారు వందల (1600) మందికి పైగా అనాథ మృతదేహాలకు కులమతాలకు అతీతంగా వారి ఆచారాల ప్రకారం సామూహిక సంస్కారాలు నిర్వహించి మానవత్వం చాటిన గౌస్ సేవలు ప్రశంసనీయమని, కోవిడ్ సేవల కోసం ఆసియా వర్డిక్ట్ ఇంటరాక్షన్ కల్చర్ రిసెర్చ్ స్ఫూర్తి అకాడమీ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసిన విషయం ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జే.ఐ.హెచ్ అధ్యక్షులు సికిందర్, కార్యదర్శులు ముహమ్మద్ ఖాన్, అజీజ్, కార్యకర్తలు న్యామతుల్లా, కరిముల్లా, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.




## మాగచింతలలో 'పొలం పిలుస్తోంది'

కొండపి, మేజర్‌న్యూస్: మండలంలోని పెట్లూరు మూగచింతల గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ, అనుబంధ శాఖలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొండపి మండల వ్యసాయాధికారి విజయ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రస్తుతం సాగులో ఉన్నటువంటి కంది పంటలో కలుపు నివారణ కొరకు అంతర సేద్యం చేసుకోవాలన్నారు. యం.ఐ.ఏ.ఓ సుజాత మాట్లాడుతూ డ్రిప్, స్ప్రింక్లర్స్ కావలిసిన రైతులు రైతు సేవా కేంద్రం నందు పేర్లు నమోదు చేసుకుని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పెట్లూరు గ్రామ సర్పంచ్ ఝాన్సీ రాణి, గ్రామ వ్యవసాయ సహాయకులు ఐ.పద్మ, కె.వెంకట్రావు, పశు సంవర్థక సహాయకులు నాగేశ్వరరావు, విజయకుమార్, రైతులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి స్టేట్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలను మార్కాపురం పట్టణంలోని జడ్పీ బాయ్స్ హైస్కూల్‌లో మంగళవారం ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలలో మార్కాపురం నియోజకవర్గంలోని అండర్ 14, అండర్ 17 బాల బాలికల విభాగంలో పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ క్రీడలు భవిష్యత్తుకు పునాది అని క్రీడల్లో బాగా రాణించిన బాల బాలికలు చదువుల్లో కూడా ముందు ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా బాల బాలికలకు శుభాశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల విద్యాధికారులు, టీచర్స్, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జిల్లాలో రూ.140 కోట్లతో అభివృద్ధి పనులు: మంత్రి స్వామి



పొన్నలూరు, మేజర్‌న్యూస్: పొన్నలూరు మండలం చౌట పాలెంలో 'ఇది మంచి ప్రభు త్వం'లో మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పాల్గొన్నారు. ఇది పేదల ప్రభుత్వం అని, ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం అని పేర్కొన్నారు. వంద రోజుల్లోనే జిల్లాలో రూ. 140 కోట్ల అభివృద్ధి పనులు చేసినట్టు చెప్పారు. మెగా డిఎస్సీ ద్వారా 16,500 టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తామని తెలిపారు. జగన్ సీఎంగా ప్రజలకు కనిపించకుండా పరదాలు కట్టుకొని తిరిగితే విజయవాడ వరదల్లో సీఎం చంద్రబాబు జెసిబిపై ఒకేరోజు 27 కిలోమీటర్లు ప్రయాణించారని గుర్తుచేశారు. నవరత్నాల పేరుతో మోసం చేసిన జగన్‌ని ప్రజలు నవగ్రహాలు దాటించి తరిమికొట్టారని తెలియజేశారు.

# రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

### 'ఇది మంచి ప్రభుత్వం'లో ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో నేతలు 'ఇది మంచి ప్రభుత్వం' అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు నేతలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తున్నారు. ప్రభుత్వ పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. మంగళ వారం పుల్లలచెరువు మండలం ఐటి వరం గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం తెదేపా ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు విచ్చేశారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందని అన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమం చంద్రబాబుకే సాధ్యమన్నారు. ఈ 100 రోజులలో ఈ కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతుందని ప్రజల సమస్యలు అవసరాలు తీర్చిందని అందుకే ఇది మంచి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ సాయి కుమార్, మండల గ్రామ స్థాయి అధికారులు, మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్,రెంటపల్లి సుబ్బారెడ్డి, శనగ నారాయణ రెడ్డి, కాకర్ల కోటయ్య, గజ్వల్లి భాస్కర్, పోట్ల గోవిందు, ఉప్పల హనుమంత్, జనసేన నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా విభాగాల అధ్యక్షులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## లోకేష్‌ను కలసిన పి.వి.కృష్ణారావు

మార్కాపురం, మేజర్‌న్యూస్: విజయవాడలోని మంత్రి నారా లోకేష్ నివాసంలో భారతీయ జనతా పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు మంత్రి నారా లోకేష్‌ను కలిసి నియోజకవర్గం లోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పి.వి. కృష్ణారావు మాట్లాడుతూ మార్కాపురం మెడికల్ కాలేజీ త్వరితగతిన పూర్తి చేయాలని, అదేవిధంగా పశ్చిమ ప్రకాశానికి వెన్నుముకైన వెలుగొండ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి తాగునీటికి సాగునీటికి ఇబ్బంది లేకుండా చేయాలని, మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించాలని నారా లోకేష్‌ను కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి వెలిగొండ ప్రాజెక్ట్ మెడికల్ కాలేజీని త్వరలోనే పనులు పూర్తి చేసి అందిస్తామని, జిల్లా విషయమైతే హామీలో భాగమే కాబట్టి మార్కాపురం జిల్లా కేంద్రంగా త్వరలోనే ప్రకటిస్తామని నారా లోకేష్ తెలిపారని కృష్ణారావు అన్నారు. పశ్చిమ ప్రాంతంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.

## ఇది రైతు ప్రభుత్వం: ఎమ్మెల్యే కందుల




మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం మండలంలోని నాయుడు పల్లి గ్రామంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంటలను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రతి ఎకరాకు రైతులు ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని ఈ నెల చివరి వరకు టైం ఉన్నదని ప్రతి రైతు దాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ప్రతి రైతు వ్యవసాయ శాఖ చేసే భూసార పరీక్షలు చేయించుకోవాలని, వ్యవసాయ శాఖ అందించే నాణమైన విత్తనాలను వాడాలని, వ్యవసాయ అధికారులు సూచించినటువంటి మందులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, తెలుగుదేశం నాయకులు, నాయుడుపల్లి, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## గణపవరంలో పౌష్టికాహార మాసోత్సవాలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్. మండలంలోని గణపవరం అంగన్వాడి కేంద్రంలో ఎర్రగొండపాలెం అంగన్వాడీ సూపర్వైజర్, కుమారి ఆధ్వర్యంలో సిడిపిఓ పద్మావతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులకు, బాలింతలకు ఇచ్చే పౌష్టికాహారం తినాలని వివరించారు. జిల్లా కోఆర్డినేటర్ వెంకట్రావు ప్రీస్కూల్ విద్యార్థుల అభివృద్ధి గురించి వివరించారు. అనంతరం సూపర్వైజర్ మరియు కుమారి సీమంతం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించి వాటి వివరాలను వివరించారు. తదుపరి బాల సంజీవిని కిట్స్ గర్భవతులకు బాధితులకు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కోటేశ్వరి, అరుణ కుమారి, రమాదేవి, గాయత్రి, లక్ష్మీదేవి, శ్రీదేవి, ఆయాలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

THIS IS TO INFORM THAT **BHARAT PETROLEUM CORPORATION LTD** (BPCL) IS PROPOSING TO ESTABLISH A RETAIL OUTLET AT S.Y.NO 262-4B-1A, GUNDLAPALLI VILLAGE, MADDIPADU MANDAL, PRAKASAM DIST ON NAVULURI SANJEEVARAO S/o NAVULURI VENKATESWARLU, RESIDENT OF KOTHAKOTA VILLAGE, N.G PADU MANDAL, PRAKASAM DISTRICT ON SITE ADMEASURING 4046.85 SQUARE MEATERS BOUNDED ON EAST SIDE 58.3 METERS NH 16 ROAD, SOUTH SIDE 70.0 METERS OWN LAND, WEST SIDE 58.4 METERS OWN LAND, NORTH SIDE 70.0 METERS KATTA ANANTHA LAKSHMI LAND.

IF ANY PERSON OR ENTITY (ORGANIZED OR UNORGANIZED) IS HAVING ANY RIGHT OR CLAIM IN ANY MANNER OVER THE SAID PROPERTY, THE SAME MAY BE INTIMATED TO THE UNDERSIGNED AT THE BELOW MENTIONED ADDRESS ALONG WITH RELEVENT ABD NECESSARY TITLE DOCUMENTS TO SUPPORT THEIR CLAIM WITH IN 10 DAYS FROM TODAY.

FOR CONTACT:
TERRITORY MANAGER (RETAIL) VIJAYAWADA
BHARAT PETROLEUM CORPORATION LIMITED
KONDAPALLI DEPOT (TOP) PINAPAKA
VILLAGE AND POST VIJAYAWADA 521228.
ANDHRAPRADESH. Cell: 9440284138

## దామచర్ల సత్య పదవి పట్ల సంబరాలు





టంగుటూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి, జోన్ 1, ఇన్చార్జి మాజీ మంత్రి దివంగత దామచర్ల ఆంజనేయులు మనువడు దామచర్ల సత్యకు ఆంధ్రప్రదేశ్ పోర్టులు, హార్బర్స్ నిర్వహణ కమిటీ చైర్మన్ పదవి రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. 2024 సార్వత్రిక ఎన్నికలలో దామచర్ల సత్య టిడిపి విజ యానికి అలుపెరగని విశేష కృషి చేసినందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు దామచర్ల సత్యకు అత్యంత ప్రాము ఖ్యం కలిగిన మారి టైం రాష్ట్ర చైర్మన్ పదవి ఇచ్చి దామ చర్ల సత్యకు తగిన గౌరవాన్ని ఇచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి దామచర్ల సత్యకు పుష్పగుచు అం దజేసి తన అభినందనలు తెలిపారు. మండలంలోని తెలు గుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దామచర్ల అభిమా నులు దామచర్ల సత్యకు రాష్ట్ర పదవి రావడంతో బాణసం చా పేల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# సంక్షోభంలోనూ సంక్షేమం అందిస్తున్న కూటమి ప్రభుత్వం

చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: సంక్షోభంలోనూ సంక్షేమం అందిస్తూ ప్రజల చేత "ఇది మంచి ప్రభుత్వం" అనిపించుకుందని మాజీమంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజైన మంగళవారం వేమూరు నియోజకవర్గం చుండూరు మండలం వలివేరు గ్రామంలో ఆయన పర్యటించారు. ముందుగా వలివేరు పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆనందబాబు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం పట్ల ప్రజల అభిప్రాయాన్ని,వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను ప్రతి ఇంటికి అతికించారు.అనంతరం స్థానిక కళ్యాణ మండపంలో జరిగిన గ్రామసభలో ప్రభుత్వ ప్రగతిని గురించి వివరించారు.ఆనందబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వంద రోజులు పాలన పట్ల ప్రజలు విశ్వాసం వెలుబుచ్చుతూ "ఇది మన ప్రభుత్వం-మంచి ప్రభుత్వం" అని అభివర్ణిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వందరోజుల పాలనలో ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి ధ్యే యంగాపనిచేస్తున్నారని గుర్తు చేశారు. గత ఐదేళ్ల కాలంలో పాలన గాడి తప్పి ప్రజలకు భద్రత కరువైందన్నారు. చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలకు భరోసా కల్పిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆనందబాబు తెలియజేశారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి వై పిచ్చిరెడ్డి,టీడీపీ,జనసేన పార్టీల నాయకులు, ఎంపీడీ వో, తహసిల్దార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం: కలెక్టర్



కనిగిరి, మేజర్‌న్యూస్: వైద్యరంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. ఈ విషయంలో దాతలు కూడా ముందుకు వచ్చి ప్రభుత్వానికి తోడుగా నిలవడం హర్షణీయమని ఆమె అన్నారు. మంగళవారం కనిగిరిలో పర్యటించిన కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. శాసనసభ్యులు తన సొంత నిధులతో ఈ ఆసుపత్రిలో చిన్న పిల్లల వార్డును అభివృద్ధి చేస్తున్న తీరును ఆమె పరిశీలించారు. నవజాత శిశువులకు అవసరమైన అత్యవసర వైద్య సేవలు అందించేలా ఆధునిక సాంకే తిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న యంత్రాలను ఆమె తిలకించారు. ఇందుకోసం ఇప్పటివరకు 11 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు ఆయన ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. స్వతహాగా డాక్టరు అయిన ఉగ్ర నరసింహారెడ్డి తల్లీ బిడ్డల ఆరోగ్య సురక్ష విధానాన్ని అమలులోకి తెచ్చి అప్పుడే ప్రసవించిన తల్లి, నవజాత శిశువుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. కాగా, ఆసుపత్రి అభివృద్ధి కోసం తనవంతుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి ఈ సంద ర్భంగా రెండు లక్షల రూపాయల చెక్కును కలెక్ట రుకు అందించారు. ఇదే విధానాన్ని అమలు చేయడం ద్వారా నెలలు నిండకుండా పుట్టిన శిశువులకు, బరువు తక్కువగా పుట్టిన శిశువులకు ఎలాంటి ప్రాణాపాయం కలగకుండా చూడాలన్న ఆలోచనతోనే 'కంగారు' మోడల్‌ను అమలు చేస్తున్నట్లు శాసనసభ్యులు తెలిపారు. ఈ లోకంలోకి వచ్చిన బిడ్డకీ, తల్లికీ ఇప్పుడు కూడా పరస్పరం శారీరక సంబంధం ఉండేలాగా బిడ్డను తన ఛాతి పైన సాధ్యమైనంత ఎక్కువ సమయం పడుకోపెట్టుకోవడం ద్వారా వెచ్చదనాన్ని, ప్రేమను తల్లి పంచడం, సరైన విధానంలో పాలు పట్టడం, పోషణ, శుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించడమే ఈ విధానం లక్ష్యమని ఆయన చెప్పారు. రోగులతో మాట్లాడి వైద్యులు అందిస్తున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట స్థానిక ఆర్డీఓ జాన్ ఇర్విన్, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఇతర అధికారులు ఉన్నారు.

# ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కురిసిన అధిక వర్షాలకు వరద ముంపుకు గురైన ప్రాంతం రైతులకు పంట నష్టం పరిహారం అందేలా చూడాలని, పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులకు అండగా వ్యవసాయ అధికారులు అండగా ఉండాలని బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ వ్యవసాయ అధికారులకు పలు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎరువుల కొరత లేకుండా రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రతి ఒక్క వ్యవసాయ అధికారి ఎరువుల దుకాణాలను తప్పనిసరిగా తనిఖీ చేసి ఎరువులు అధిక ధరలకు విక్రయించే వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పంట నమోదు ప్రక్రియ ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.




పంట నమోదు చేసిన ప్రతి రైతుకి తప్పనిసరిగా ఈ కేవైసీ చేపించాలని ఆదేశించారు. సిసిఆర్‌సి కౌలు దారులకు లోన్ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల కు పంట నష్ట పరిహారం త్వరగతిన అందిం చడా నికి పరిహార జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వై. రామకృష్ణ అనుబంధ శాఖల జిల్లా అధికారులు, అదేవిధంగా రైతులు, మండల వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రైజ్ కళాశాల అధ్యాపకులకు అవార్డుల పంట

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపంలో రైజ్ కృష్ణ సాయి ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలకు అవా ర్డ్సును జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన సంస్థ కౌన్సిల్ ఫర్ స్కిల్స్, కాంపిటెన్సిస్ వారి ద్వారా అందుకున్నట్లు కళాశాల సెక్రటరీ శిద్ధా హనుమంత రావు తెలియ చేశారు.రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ విద్యాసంస్థలో ప్రిన్సిపాల్‌గా పనిచేయుచున్న డాక్టర్ అద్దేపల్లి వెంకట భాస్కర రావుకి తన అకడమిక్ విజనరీ లీడర్ షిప్, డెడికే షన్ లాంటి ఎన్నో విషయాలకు సంబంధించి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ వేణుగో పాల్ రెడ్డికి తను నిర్వ హించిన వర్క్‌షాప్స్, విద్యార్థు లకు నూతన విషయాల పట్ల అవగాహన కల్పించి వారి ని ఉన్నతంగా తయారు చేసినందులకు గాను ఎక్స్లె లెం ట్ లీడర్ షిప్ అవార్డును అధ్యాపకులుగా పనిచే యు చున్న భార్గవి గోపిరాజుకి ఇంటెర్న్‌షిప్‌లకు విద్యార్థును అత్యధికంగా రిజిస్టర్ చేయడము ద్వారా, ఎంతో మంది విద్యార్థులకు మంచి సంస్థలలో ఇంటర్న్‌షిప్ వచ్చే విధం గా కృషి చేసి వారికి సహకరించినందులకు గాను ఉత్త మ డెడికేషన్



డైనమిక్ లెర్నింగ్ ఎన్విరాన్మెంట్ అవార్డును ప్లే సిమెంట్ విభాగంలో అత్యుత్తమ ట్రైనిం గ్స్, విద్యా ర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి నందు లకు గాను వారి ప్రతిభకు రఘు బాబుకి ఉత్తమ ప్లేసె మెంట్ కెరీర్ గ్రోత్ అవార్డు దక్కినట్లు కళాశాల ట్రెజరర్ శిద్ధా భారత్ తెలియచేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మ న్ ఇస్కాల రంగమన్నారు మాట్లాడుతూ రైజ్ కళా శాల వారికీ ఏకకాలంలో నాలుగు అవార్డ్స్ నాలుగు రంగాలలో రావడము చాల ఆనందముగా ఉన్నదని ఇలాం టి ప్రోత్సహము ద్వారా అధ్యాపకులు వివిధ రంగాలలో తమ ప్రతిభను చూపేందుకు పోటీ పడటానికి దోహద పడుతున్నదని తెలియచేస్తూ అవార్డ్స్ వచ్చిన వారిని అభినందించారు.

# 'ఇది మంచి ప్రభుత్వం'లో ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం మార్కాపురం మండలంలోని పెద్ద నాగులవరం గ్రామంలో పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా 'ఇది మంచి ప్రభుత్వం' కరపత్రాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అందించారు. అనంతరం మాట్లాడుతూ 'ఇది మంచి ప్రభుత్వం' ఎందుకంటే ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ ప్రభుత్వం పెన్షన్‌ను తొలి నెలలోనే 4 వేల రూపాయలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికది అని గత ప్రభుత్వం 3000 రూపాయలు పెన్షన్ చేస్తానని చెప్పి ఐదు సంవత్సరాల కాలం అందుకు తీసుకుందని అం దుకే తెలుగుదేశం ప్రభుత్వం మంచి ప్రభుత్వం అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి నిరుద్యోగ యువ తకు అండగా మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టడం జరిగిందని అందుకే ఈ ప్రభు త్వం మంచి ప్రభుత్వం అని అన్నారు. పేదలకు ఐదు రూపాయలకే ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ తిరిగి ప్రారం భించటం జరిగిందని అందుకే ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని అన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దుచేసి ప్రజల విలువైన ఆస్తులకు భద్రత కల్పించారని అందుకే ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ప్రతినెల ఒకటో తేదీనే జీతాలు అందజేస్తూ వారి కళ్ళు ఆనందం చూస్తున్నామని అందుకే ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల తెలుగుదేశం నాయకులు, అధికారులు, గ్రామ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 27న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, డీఆర్డీఏ, సీడప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 27న గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ నందు 20 కంపెనీలతో జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మెగా జాబ్ మేళా వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాలో పలు కంపెనీలు పాల్గొంటాయన్నారు.10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, ఏదైనా పి.జి పూర్తి చేసినవారందరూ ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న 18 సంవత్సరముల నుండి 35 సంవత్సరముల లోపు యువతియువకులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె ఉషారాణి, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఏ.బాలకృష్ణ, షేక్ ఈస్ బాషా, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఆర్.బెనర్జీ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జె.రవి తేజ యాదవ్ ఉన్నారు. మరిన్ని వివరాల కుమా టోల్ ఫ్రీ నెంబర్ 9988853335 లేదా మొబైల్ 8008 822821,7997151082 నెంబర్లను సంప్రదించగలరు.



# నూకసాని బాలాజీని సన్మానించిన టీడీపీ నాయకులు

దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీని టిడిపి నాయకులు శాలువతో సత్కరించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బాలాజీని మాజీ సొసైటీ చైర్మన్ మట్ట సుబ్బారెడ్డి, ముండ్లమూరు మం డలం మాజీ జడ్పీటీసీ కొక్కెర నాగరాజు, ఆర్యవైశ్య యువజన సంఘ నాయకుడు గార్లపాటి కృష్ణ, చాత్తాద శ్రీ వైష్ణవ సాధికార కమిటీ స్టేట్ మెంబర్ టి.లక్ష్మి నారా యణ బాబు, టీడీపీ రజక సాధికార కమిటీ దర్శి నియో జవర్గ కన్వీనర్ పురిమెట్ల యల్లయ్య ఘనంగా సన్మానించారు.



## కూటమి ప్రభుత్వంలో అన్నదాత సుభిక్షం: మంత్రి గొట్టిపాటి



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వంలో అన్నదాత సుభిక్షంగా ఉంటారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామంలో గల పొగాకు వేలం కేంద్రాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్థానిక శాసనసభ్యులు బి.ఎన్ విజయ్ కుమార్ తోటి మంగళవారం వేలం కేంద్రం లోని రైతుల పొగాకు బేళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నుముక అలాంటి రైతుల పొగాకు బేళ్ళకు మంచి లాభదాయకరమైన రేట్లు వేసి వారిని ఆదుకోవాలని, వారు సంతోషంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వేలం అధికారులను ఆదేశించారు. దేవుని దయవలన గత రెండు, మూడు సంవత్సరాల నుండి పొగాకు మంచి రేట్లు వచ్చినందుకు తనకు చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తపరిచారు. కర్ణాటకలో పొగాకు పైరు ప్రకృతి వలన విపత్తుల వలన మంచి నాణ్యత మైనటువంటి పొగాకు పంట రానందున ఎక్కువలో గ్రేడు దిగుబడి వచ్చిందన్నారు. దాని ప్రభావంలో గ్రేడ్‌కు తక్కువ రేట్లు వర్తిస్తున్నాయని, దానివల్ల ఇక్కడ రైతులకు చాలా ఇబ్బంది పరిస్థితి వచ్చిందని, వారిని ఆదుకోవాలంటే వేలంకేంద్రంలో ఉన్న బయ్యర్లు సహృదయంతో లో గ్రేట్ పొగాకు కూడా మంచి రేట్లు వేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పొగాకు బోర్డు మెంబర్ పొద వరప్రసాదరావు మంత్రి వెంట ఉన్నారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి అడకా స్వాములు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, తెలుగు రైతు అధ్యక్షులు రావి మహేశ్వరరావు, గ్రామ సర్పంచ్ చిట్టి బోయిన అనిల్ కుమార్ యాదవ్, స్థానిక ఎంపీటీసీ అద్దేపల్లి దుర్గాభవాని, మాజీ ఎంపీపీ అప్పల కుమార్ స్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు అయిన అబ్బూరి శేషగిరిరావు, మండవ గోవిందరావు, శ్రీరామ్మూర్తి, మండల గోపీచంద్, మండవ హరికుమార్, తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాల ఆకస్మిక తనిఖీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించిన మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్ ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా పెద్ద దోర్నాల మండల పరిధిలో ఇటీవల జన్మన్ కార్యక్రమంలో భాగంగా పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాలను సందర్శించారు. వైద్యశాల మౌలిక సదుపాయాల కొరత నిమిత్తం మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాద్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆదేశాల మేరకు నేడు మార్కాపురం సబ్ కలెక్టర్ పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యశాలనుతనిఖీ చేశారు. ప్రభుత్వ వైద్యశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ నాగ మహేశ్వరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ వైద్యశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించిన సబ్ కలెక్టర్ ఆసుపత్రి పరిసరాలు అశుభ్రంగా ఉన్నాయని పెద్ద దోర్నాల ఎంపీడీవో ఎం.నాసర్ రెడ్డిని పిలిపించి వైద్యశాల పరిసరాలను శుభ్రపరచి శానిటైజేషన్ చేయించి, పరిసరాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని సూచించారు. అనంతరం వైద్యశాల ఎస్ఎన్‌సియు, చిన్నపిల్లల విభాగము, జనరల్ వార్డ్, ఎక్రే రూము పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, పెద్ద దొర్నాల ఎంపీడీవో ఎం.నాసర్ రెడ్డి, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ నాగమహేశ్వరి, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# కష్టానికి ప్రతిఫలం....

- ప్రకాశంలో ఇద్దరికి నామినేటెడ్ పదవులు
- ఏపి మారిటైం బోర్డు కార్పొరేషన్ ఛైర్మన్‌గా దామచర్ల సత్య
- ఏపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నూకసాని
- ఇరువురికి పార్టీ శ్రేణులు, అభిమానులు అభినందనలు





ఒంగోలు, మేజర్‌న్యూస్ : కష్టానికి ప్రతిఫలం దక్కింది. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నామినేటెడ్ పదవుల జాబితాలో ప్రకాశం జిల్లాలో ఇద్దరికి చోటు దొరికింది. ఏపి మారిటైం బోర్డు కార్పొరేషన్ ఛైర్మన్‌గా దామచర్ల సత్య, ఏపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నూకసాని బాలాజీలకు అవకాశం కల్పించారు. దీంతో ఇరువురు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమ అభిమాన నేతలకు నామినేటెడ్ పదవులు రావడంతో కొండేపి నియోజకవర్గంలో దామచర్ల సత్యకు ఒంగోలులో నూకసాని బాలాజీకి అభినందనలు వెలువెత్తాయి.

**దామచర్ల సత్య కష్టాన్ని గుర్తించి.....**

యువ నేత దామచర్ల సత్య రాజకీయ నేపథ్యంలో పరిశీలిస్తే కొండేపి నియోజకవర్గంలో మొదటి నుండి తెలుగు దేశం పార్టీకి కట్టుబానిసగా ఉన్నారు. 2024లో సార్వత్రిక ఎన్నికల్లో కొండేపిలో గెలుపుకు ఎంతో కృషి చేశారు. పార్టీ కార్యాక్రమాలు విజయవంతం చేయడంతో ప్రత్యేక చొరవ చూపుతారు. అదే విధంగా పార్టీ అధినేతల పర్యటనలు, కార్యక్రమాలు విజయవంతం చేస్తూ కొండేపిలో టిడిపి క్యాడర్‌కు కొండంత భరోసాను ఇచ్చారు. పార్టీలో అనేక పదవులు ఉన్నప్పటికీ కొండేపి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ అధిష్టానం గుర్తించి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించారు. దీంతో కొండేపిలో అభిమానుల సంబరాలు అంబరాన్నంటాయి.

**నూకసాని రాజకీయ నేపథ్యం....**

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నామినేటెడ్ పదవీల్లో ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీకి చోటు దక్కింది. ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నూకసాని బాలాజీని నియమించారు. ఆయన రాజకీయ నేపథ్యం పరిశీలిస్తే ఎంఏ (ఎకనామిక్స్), ఎంఫిల్ (ఏపిలో వృద్ధి, అసమానతలు, పేదరికం), పిహెచ్‌డి (ప్రకాశం జిల్లాలో వ్యవసాయ సంబంధాలు). అకడమిక్ అనుభవం కావలి జవహర్ విద్యా భారతి కళాశాల నందు విద్యార్థిగా చదువుకునే రోజుల్లో వామపక్ష విద్యార్థి ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొంటూ తదనంతరం 1983 నుండి తెలుగు దేశం పార్టీలో రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టారు. కావలిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం పిజీ సెంటర్‌లో అర్ధశాస్త్ర విభాగంలో పని చేశారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ హైదరాబాద్‌లో రీసెర్చ్ అసోసియేట్‌గా పని చేశారు. గౌతమి బుద్ధ జూనియర్ కళాశాల సింగరాయకొండ వ్యవస్థాపకులు. రాజకీయ అనుభవం, హోదా 2014లో జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మన్, 2016-2019 వైఎస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయం బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యుడు, 2019 యాదవ కార్పొరేషన్ ఛైర్మన్, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా (2017-2020), 2020 నుండి ప్రకాశం జిల్లా తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా, 2024 ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ సెంట్రల్ కమాండ్ సెంటర్ (సిసిసి) హైదరాబాద్ నందు సభ్యునిగా కొనసాగారు. ప్రస్తుతం విడుదల చేసిన నామినేటెడ్ పదవుల జాబితాలో చోటు దక్కింది.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామంలో కూటమి ప్రభుత్వం వచ్చి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. గడపగడపకు తిరిగి 100 రోజుల ప్రభుత్వం గురించి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు వంద రోజుల ప్రభుత్వం పై సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులు. బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ100 రోజుల పాలనలో 100కు పైగా అభివృద్ధి పనులపై దృష్టి పెట్టిన ప్రభుత్వం మన మంచి ప్రభుత్వం.నాయకుల్లాగా కాకుండా సేవకుల్లాగా పని చేస్తాం కాబట్టే ఇది మంచి ప్రభుత్వం.గత ఐదు సంవత్సరాలు పరిస్థితులు చూసిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్ పాలన పట్ల విసుగు చెంది ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడవాలి అంటే సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు కి కూటమి పార్టీలకు పూర్తి అధికారం అందించారని తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారు.వరదల్లో చిక్కుకున్న ప్రజల కోసం దాదాపు 10 రోజుల పాటు దగ్గరుండి వారికి సేవలు అందించిన గొప్ప వ్యక్తి నార చంద్ర బాబు నాయుడు అని అన్నారు.వృద్ధులకు అవ్వ తాతలకు పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే తిరుగులేని చరిత్ర సృష్టించామన్నారు. ఎంతో మంది పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటిన్ ను పునః నిర్మాణం చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు దేనని అన్నారు. కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త నామన శివ నారాయణ, మం డల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబ శివరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు జెట్టి దినేష్, మాజి ఎం.పి.పి మానం విజేత,కృషి బాబు,చెన్నుపాటి కిషోర్, ఎం.డి.ఓ. బాబురావు,ఈ.ఓ.పి.ఆర్.డి శరత్, మోహన్ రావు, నాయకులు,అధికారులు, పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో కంటి వెలుగులు నింపేందుకు శ్రీకారం: గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మన మంచి ప్రభుత్వంలో మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శంకర్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయాలన్న దృఢ సంకల్పంతో కంటి వైద్య శిబిరాల నిర్వహణకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శ్రీకారం చుట్టారు. మన కూట మి ప్రజా ప్రభుత్వంలో మన ప్రియతమ ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, యువ నేత యువతకు స్ఫూర్తి ప్రదాత విద్య ఐటీ శాఖ నారా లోకేష్ స్ఫూర్తితో దర్శి ప్రాంతం లో ప్రతి నెలా ఒక్కో మండలంలో కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ లక్ష్మి ప్రకటించారు. తొలి విడత దొనకొండలో అక్టోబర్ 6న మెగా కంటి శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇదే విధంగా ప్రతి నెల మొదటి వారంలో దర్శి నియో జకవర్గంలోని ఐదు మండలాలలో మెగా కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ లక్ష్మి తెలి యజేశారు. గతంలో మనం దర్శి పట్టణంలో దాదాపు 5 వేల మందికి వైద్య శిబిరం ద్వారా అనేక వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసామని, అందులో కొనసాగింపుగానే మరో అడుగు ముందుకు వేసి కంటి వైద్య శిబిరాలను నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మెగా కంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని డాక్టర్ లక్ష్మి కోరారు. ఇటీవల నిర్వహించిన మెగా జాబ్ మేళా ద్వారా యువతకు ఉపాధి కల్పించే ప్రయత్నం చేయ కలిగామన్నారు. ఇలా దర్శి ప్రాంత ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పన, విద్యా ఆరోగ్యానికి ప్రాధాన్యత, అభివృద్ధి, ఉపాధి అవకాశాలను కల్పించడం వంటి కార్యక్రమాలతో మన కూటమి ప్రభుత్వంలో దరిశి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మారుస్తానన్నారు.

# ప్రజలు మెచ్చేలా బాపట్ల శాసనసభ్యులు 100 రోజులు పాలన: కమీషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రతి గడపలో శాసన సభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ పనితీరుపై ప్రశంసలు వెల్లువెత్తుతు న్నాయని అని తెలియజేశారు బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ వడాలశెట్టి నిర్మల్ కుమార్. కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే నినాదంతో ప్రతి ఇంటికి తిరిగి ప్రజలకు జరుగుతున్న మేలు గురించి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తెలుపుతూ కరపత్రిక, గోడ పత్రికల ద్వారా పట్టణ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.బాపట్ల పురపాలక సంఘ కార్యాల యంలో మునిసిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ మంగళవారం నిర్వహించిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ 100 రోజుల పాలనలో బాపట్ల లో జరిగిన అభివృద్ధి గురించి ప్రతి ఇంటింటికి శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చేస్తున్న అభివృద్ధి గురించి తెలి యజేయడం జరిగింది అని చెప్పారు.వృద్ధాప్య పెన్షన్ 7000 వికలాంగుల పెన్షన్ 6000 మొదటి నెల ఇవ్వడం, అన్న క్యాం టీన్లను అందుబాటులోకి తీసు కువచ్చి రోజుకి 400 మందికి భోజన వసతి కనిపిస్తు న్నామ న్నారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కొరకు పట్టణం లో వున్నా ప్రధాన డ్రైనేజీ లను పూడిక తీత పనుల నిమి త్తం శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పురపా లక శాఖ మంత్రి పి. నారాయణతో మాట్లాడి 68 లక్షలు మంజూరు చేయించి జెసిబి లు, ట్రాక్టర్లు, ప్రొక్లైనర్లు, డైలీ లేబర్ కార్మికులను ఉపయోగించుకుంటూ గత కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన మట్టిని పురపాలక పరిధిలో 105 కిలోమీటర్ల డ్రైన్ పూడికలు తొలగించాం అన్నారు. విజయవాడ, రేపల్లె ప్రాంతాల్లో వరద ముంపుకు గురైన ప్రాంతాలకు పురపాలక సం ఘం తరుపున ఆహార పొట్లాలు, త్రాగు నీరు అంద జేశామని పేర్కొన్నారు. బాపట్ల పురపాలక సంఘం కు మరొక మంచి నీటి ఎస్ ఎస్ ట్యాంక్ కొరకు జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు వారి ద్వారా ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపడం జరిగిందన్నారు. గతంలో రెండు రోజులకు ఒకసారి త్రాగునీరు అందించాలని నేటి ప్రభుత్వంలో ఆ పరిస్థితులను అధిగమించి ముం దస్తు ప్రణాళికతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తి గా నింపి ప్రతిరోజు మంచినీళ్లు సరఫరా చేయటం జరిగిందన్నారు.

## కార్పొరేషన్ల నూతన చైర్మన్‌లకు అనురాధ అభినందనలు



కుచ్చెళ్ళపాడు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ల పదవులను నియమించడం అభినందనీయమని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ హర్షం వ్యక్తం చేశా రు.మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఏపీ టౌన్షిప్ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మ న్ గా వేములపాటి అజయ్ కుమార్,ఏపీ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా తమ్మిరెడ్డి శివశంకర్,రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ గా తోట మోహన్ సుధీర్ లు నియమి తులయ్యారని ఆమె పేర్కొన్నారు.పార్టీకి అవిరళ కృషి చేసిన ప్రతి ఒక్కరికి రానున్న రోజుల్లో చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ ల సారధ్యంలోని కూటమి ప్రభుత్వం మంచి గుర్తింపునిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తపరిచారు.త్వరలో జిల్లా,నియోజకవర్గ,మండల స్థాయినామినేటెడ్ పదవులను కూడా జనసైనికులకు, ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రకటిం చవచ్చునని ఆమె ఆశాభావాన్ని తెలియపరిచారు.

## గుంటూరు అర్బన్ ఆర్యవైశ్య సంఘ సభ్యుల వితరణ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గుంటూరు అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఇంటర్నేషనల్,గుంటూరు వాసవి జాగృతి సభ్యుల సహకారంతో వరద ప్రభావితమైన లంక గ్రామాలలో మంగళవారం దోమతెరలు అందించా రు. జిల్లా అధ్యక్షులు గుడివాడ వెంకటేశ్వరరావు మాట్లాడు తూ కృష్ణా నది పరివాహక లంక గ్రామాలలో వరదలకు నష్టపోయిన శివరామపురం,తిప్పలకట్ట,కిష్కింద పాలెం లలోని వరద బాధిత కుటుంబాలకు 500 దోమతెరలను పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలోగుంటూరు అర్బన్ జిల్లా అధ్యక్షులు జి వెంకటేశ్వరరావు, ఇంటర్నే షనల్ జాగృతి అధ్య క్షులు రంగా చంద్రశేఖర్,తుమ్మల వెంకట సాయి, నంబూరు నాగభూషణం,బొలి శెట్టి సు బ్బారావు,సంకా శ్రీనివాసరావు, బొలిశెట్టి పాపారావు, సంక శివరామ మూర్తి,వెల్లటూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## వ్యవసాయం లాభసాటిగా ఉండాలి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తాడిగారిపల్లి, మీర్జా పేట, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చేందుకు ఏర్పాటు చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని తర్లుపాడు మండలంలోని తాడివారిపల్లి, మీర్జాపేట గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి టి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు వరి పొలంలో సందర్శించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వరి పంటలో తీసుకోవల్సిన సలహాలు, సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.నందన, పాండు రంగస్వామి రెడ్డి టిఏ, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, డి.పెద్ద మీరయ్య సర్పంచ్, గ్రామ పెద్దలు జి.నరసింహులు, పీవీ రమణారెడ్డి, జి.తిరుపతి రెడ్డి, జి.కృష్ణారెడ్డి, ఎస్.కోటిరెడ్డి, కె.నారాయణరెడ్డి, దాసు, విఏఏ ఎస్.దేవేంద్ర గౌడ్, సావిత్రి, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి: డాక్టర్ మునీర్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం కూటమి ప్రభు త్వం అధికారం చేపట్టిన తరువాత మరలా రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పొలం పిలుస్తోంది కార్యక్రమం మం గళవారం మండలంలోని రేగులచెలక, చెన్నపునాయునిపల్లె సచివాలయంల రైతుసేవా కేంద్రాల పరిధిలో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ మునీర్ రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకోసం అనేక పథకాలు ప్రవేశపెట్టినట్లు అందులో భాగంగా గడ్డిజొ న్న విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనం తరం వ్యవసాయ అధికారులు సిబ్బంది ఆయా గ్రామాల్లో మొక్కజొన్న,సజ్జ,వరి పంటపొలాలను పరిశీలించారు. వరిపే రులో పొటాషియం జింకు లోపాలు ఉన్నట్లు నివారణకు తగిన ఎరువులు వేయాలని అదేవిధంగా తెగుళ్ల నివారిం చవచ్చని మొక్కజొన్న సజ్జ కంకిదశలో ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ప్రతిఒక్కరు ఈకెవైసి చేయిం చుకోవాలని ప్రభుత్వ పథకాలకు తప్పనిసరి అని రైతులకు వ్యవసాయ సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మునీర్, సాంకేతిక వ్యవసాయ అధికారి టి.శిల్ప, వ్యవసాయ సిబ్బం ది, రైతులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో పొలం పిలుస్తుంది




వేటపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తుంది కార్యక్రమం వేట పాలెం మండలంలోని కొత్తపేట-1 రైతు సేవా కేంద్రం పరిధి లో ప్రారంభించడం జరిగినది. పొలం పిలుస్తుంది కార్యక్ర మం ప్రతి మంగళవారం, బుధవారం జరుగుతుంది. ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేస్తారు. మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాధికారైన ఐ.కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమం దోహదం చేస్తుందని తెలి యజేశారు. ఉద్యానవన శాఖ అధికారి అలేఖ్య మాట్లాడుతూ ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో క్షేత్రస్థాయి సమస్య లకు తక్షణం పరిష్కారం సూచించబడుతుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ మార్కెటింగ్ సెక్రటరీ రమేష్ బాబు, వ్యవసాయ శాఖ, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు లాభసాటిగా పొలం పిలుస్తుంది కార్యక్రమం




రేపల్లే, మేజర్‌న్యూస్: పొలం పిలుస్తోంది కార్యక్రమం అనేది రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవ సాయ విస్తరణ కార్యక్రమమని బాపట్ల జిల్లా డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ వి వాణిశ్రీ తెలిపారు.రేపల్లె మండలం కారుమూరు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం అనేది రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమమని తెలిపారు. రైతులు పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. రైతుల కు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచారాన్ని పరిజ్ఞానాన్ని చేరువ చేయడం అనేది ఈ పొలం పిలుస్తోంది ముఖ్య కార్యక్రమమని తెలియ జేశా రు. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయ బాబు మాట్లాడుతూ ఈ పొలం పిలు స్తుంది అనే కార్యక్రమం వారంలో ప్రతి మంగళ, బుధ వారాల్లో జరుగు తుం దని తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి ఒక్క రైతు తాము వేసి న పంటలను పంట నమోదు చేయించుకోవాలని తెలి పా రు. ఈ పంట నమోదు వలన ప్రభుత్వం నుంచి వచ్చే పథకా లు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కారు మూ రు గ్రామ విఆర్ఓ వెంకటేశ్వరరావు, గ్రామ సర్పం చి గుడి రమాదేవి, ప్రకృతి వ్యవసాయ క్లస్టర్ సామ్రాజ్యం, ఏఈ ఓ తేజస్విని, విఏఏ జి లోకేష్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# కుచ్చెళ్ళపాడులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం వేమూరు మండ లంలోని కుచ్చెళ్ళపాడు గ్రామంలో జనసేన పార్టీ జిల్లా కార్య దర్శి అనురాధ మరియు పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం 100 రోజు పాలన గురించి కరపత్రాలు అందిం చారు. ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు 100 రోజుల పాలన పట్ల రాష్ట్ర ప్రజలు సం తోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రజలు అరాచ కాలు, దౌర్జన్యాల నుంచి బయటపడి సుఖశాంతులతో సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు.చంద్రబాబు నాయుడు ఎన్నికల ము ందు ఇచ్చిన వాగ్దానం మేరకు పెన్షన్లను రూ 4 వేలకు పెంచి అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో బి అనురాధ,ఈవో పి ఆర్ డి శేఖర్, ఎం ఈఓ వెం కటేశ్వరరావు, కార్యదర్శి షేక్ సాధిక్ ఆలీ,గ్రామ సర్పంచ్ జి వెంకటసుబ్బయ్య, అవంతి,ఫీల్డ్ అసిస్టెంట్ పరిశుద్ధరావు, సర్పంచ్ గాజులు బుల్లిబాబు, విష్ణు మొలకల ఆంజనే యు లు, తాడికొండ బుజ్జి,పి నాగరాజు,పి విజయేంద్ర, తాడి కొం డ వీరరాఘవయ్య పార్టీ క్రియాశీలక సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సేవా పథక వ్యవస్థాపక దినోత్సవం



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో జాతీ య సేవా పథక వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా జరిగింది. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డా. విమల బీర, డా. బ్లెస్సి సాగర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల అసోసి యేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయ, పీజీ స్టడీస్ మాజీ డీన్ డాక్టర్ ఆర్ వీర రాఘవయ్య పాల్గొన్నారు. కార్యక్ర మంలో భాగంగా ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ బ్లెస్సి సాగర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేపించారు. ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ విమల బీర ఎన్ఎస్ఎస్ ప్రాముఖ్యతను, చరిత్రను తెలుపుతూ విద్యార్థుల ప్రప్రధమ కర్తవ్యం విద్యాభ్యాసం కానీ భావి భారతాన్ని నిర్ణయించవల సినది యువతని, వీరు కూడా సంఘజీవులే, సంఘంలో భాగస్వాములే కాబట్టి సంఘసేవలో వాళ్ళ బాధ్యత ఉంది అని తెలిపారు. సొంత స్వార్థం వదిలి ఇతరులకు నిస్వార్థ భావన తో సేవ చేయడం ఎన్ఎస్ఎస్ ప్రధమ లక్ష్యం అని ఎవరో వచ్చి మనల్ని ఉద్ధరించాలి అనే భావనను వదిలి మార్పు నాతోనే మొదలు కావాలి అనే భావన మన ప్రతి ఒక్కరిలో ఉండాలి అని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఆర్ వీర రాఘవయ్య తెలిపారు.

## రక్షా కవచం పోషకాహారం

వేటపాలెం, మేజర్‌న్యూస్: చిన్నపిల్లల ఆరోగ్యానికి రక్షా కవచం పోషకాహా రమైనని వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఏ సిడిపిఓ ఎం.సుచిత్ర తెలిపారు. వేటపా లెం రైల్వే స్టేషన్ రోడ్‌లో గల రోటరీ సామాజిక భవన్లో మంగళవారం పౌష్టికా హార మాస ఉత్సవాల సందర్భంగా ఆమె ప్రసంగించారు. వేటపాలెం రోటరీ క్లబ్, ఐసిడిఎస్ వేటపాలెంసెక్టర్, ఫినిష్ స్వచ్ఛ ంద సంస్థ సంయుక్తంగా ఈ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. ఈ సభకు వేట పాలెం రోటరీ అధ్యక్షులు ఏవి సురేష్ బాబు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ రోగాల రుగ్మత నుండి మనిషి బయటపడాలంటే పౌష్టికాహా రమే మూలాధారమని అన్నారు. ఈ సంద ర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు పౌష్టికా హారాలతో కూడినటువంటి వివిధ రకాల పదార్థాలు తయారు చేశారు. అందర్నీ ఆకట్టుకున్నాయి. పురుషుల పిండి వంటలు తయారు చేశారు. బహుమ తులను అందజే శారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సజ్జా పుష్పవల్లి, లీలావతి, ఫినిష్ ప్రతినిధులు మహిదా, రాజా, రోటరీవ్యవస్థాపక అధ్య క్షులు గొల్లపూడి సీతారాం, రోటరీ కార్య దర్శి లక్ష్మణ స్వామి, సభ్యులు బట్ట మోహన్ రావు, ప్రతి వెంకట సుబ్బారా వు, కొత్త వాసు, కారంచేటి శివరామకృష్ణ, అంగ న్వాడి కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నా రు.

## ఎత్తిపోతల పథకం ప్రారంభం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చల్లారెడ్డి పాలెం గ్రామంలో నాయన పల్లి ఎత్తిపోతల పథకం వాటర్ స్కీమ్‌ను చీరాల శాసనసభ్యులు మద్దు లూరి మాలకొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎత్తిపోతల పథకం విద్యుత్ మోటార్లను మరమ్మత్తులు చేసి ఆయకట్టుకు నీటిని అందిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో రైతులు సమస్యలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో అధికారులు, రైతులు, తెలు గుదేశం, జనసేన, బిజెపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## నేడు తాళ్లూరులో గొట్టిపాటి లక్ష్మి పర్యటన

తాళ్లూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నేడు ఉదయం 10 గం టలకి తాళ్లూరు టౌన్‌లో 'ఇది మంచి ప్రభుత్వం' (100 రోజుల పరిపాలన) నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటా రు ని మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి తెలిపారు. మండలంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, వివిద హెూదాల్లో ఉన్న నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమా న్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# మైనింగ్‌కు ఎదురవుతున్న సమస్యను పరిష్కరిస్తాం : జిల్లా కలెక్టర్





కనిగిరి, మేజర్‌న్యూస్: నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైను నిర్మాణం వలన కనిగిరి పట్టణ శివారు ప్రాంతమైన శంఖవరంలోని ప్రజలకు, మైనింగ్‌కు ఎదురవుతున్న సమస్యను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా హామీ ఇచ్చారు. మంగళవారం కనిగిరిలో పర్యటించిన ఆమె, స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డితో కలిసి శంఖవరం వెళ్లారు. ఈ రైల్వే లైను నిర్మాణం కోసం ఏడు గృహాలను తొలగించాల్సి ఉంటుందని అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్‌కు వివరించారు. సంబంధిత ఇళ్ల యజమానులు కూడా తమ పరిస్థితిని కలెక్టరుకు చెప్పారు. దీనిపై ఆమె స్పందిస్తూ ఇళ్లకు నష్ట పరిహారం ఇస్తామని, అదేవిధంగా ప్రత్యామ్నాయ నివాస స్థలాలను కూడా చూపుతామని భరోసా ఇచ్చారు. ఈ రైల్వే లైను నిర్మిస్తే సమీపంలోని మైనింగ్ ప్రాంతంలోకి వెళ్లడానికి దారి సమస్య ఎదురవుతుందని సంబంధిత క్వారీల యజమానులు చెప్పగా, ఆ ప్రాంతాన్ని కూడా కలెక్టర్ సందర్శించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని క్వారీల యజమానులకు ఆమె హామీ ఇచ్చారు. ఈదిశగా ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కనిగిరి పట్టణంలోనూ, శివారు ప్రాంతంలోనూ అక్రమ కట్టడాలను కూడా కలెక్టరు, ఎమ్మెల్యే పరిశీలించారు. అక్రమ కట్టడాలు నిర్మించిన స్థల స్వభావాలను అధికారులు ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. దీనిపై ఆమె స్పందిస్తూ వాటిని స్వాధీనం చేసుకోవడానికి నిబంధనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కనిగిరిలో గతంలో అక్రమంగా స్వభావం మార్చిన 60 ఎకరాలను తిరిగి ప్రభుత్వ భూములుగా మార్చినట్లు ఆర్డీవో జాన్ ఇర్విన్ చెప్పగా, ఆయా స్థలాలలో స్థానిక అవసరాలకు తగినట్లుగా కాలేజీలు, హాస్టళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని ఆర్డీవోను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టరు వెంట స్థానిక తహసీల్దార్ అశోక్, టీడీపి నాయకులు గాయం తిరుపతిరెడ్డి, యడవల్లి శ్రీనివాసులురెడ్డి, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, సైకం మాలకొండారెడ్డి, బాలు ఓబుళరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా నాయకత్వ లక్షణాలొస్తాయి

## ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) ద్వారా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం వల్ల వాటి ద్వారా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. మంగళవారం స్థానిక ఏ.కే.యూ సెమినార్ హాల్లో జరిగిన ఎన్.ఎస్.ఎస్. ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి ఏ.కే.యూ. ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ కొన్ని దేశాలలో యుద్ధ సమయంలో అవసరమైతే సైనికులకు సహాయకారులుగా పని చేసేందుకు ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లను కూడా వినియోగించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 24వ తేదీన జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించు కోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు మాట్లాడారు. కార్యక్రమ నిర్వాహకులు, ఆంధ్రకేసరి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలా మణి, డి.ఓ.ఏ.డాక్టర్ సోమ శేఖర తదితరులు తమ సందేశాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. నిర్మలా మణి ఏ.కే.యూ. సిడిసి డీన్ డాక్టర్ జి.సోమ శేఖర, ఇంజనీరింగ్ విభాగం ఇన్చార్జి డాక్టర్ ఆర్.శ్రీనివాస్, సోషల్ వర్క్ విభాగం హెచ్. ఓ.డి.డాక్టర్ పిల్లి.వెంకటరావు తోబాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఏ.కే.యూ.కళాశాల విద్యార్థులు, నగరం లోని శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాల, జి.ఆర్.కే.డిగ్రీ కళాశాల, శ్రీ నాగార్జున డిగ్రీ కళాశాల లకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# తెలుగుదేశంపార్టీ ద్వారానే రాష్ట్ర అభివృద్ధి



పంగులూరు, మేజర్‌న్యూస్: అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్య మంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ అన్నారు. మండల కేంద్రం పంగులూరులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా రావూరి రమేష్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. పాలన చేపట్టిన 100 రోజుల్లోనే పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. ముందుగా గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి ర్యాలీగా తరలివచ్చి గ్రామంలోని ప్రతి ఇంటికి చంద్రబాబు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల కరపత్రికను ఇంటింటికి వెళ్లి అధికారులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రావూరి రమేష్, పార్టీ నాయకులు జాగర్లమూడి సుబ్బారావు (జెకెసి), మేడ సుబ్బారావు, చిలుకూరి కోటయ్య, బాచిన సురేష్ వీఆర్వో చింపారావు, సెక్రటరీ సునీత, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుండ్లకమ్మకు పూర్వవైభవం తీసుకొద్దాం సహకరించండి

## ప్రజాసంఘాల తరపున ఆర్డీవోకి వినతి

అద్దంకి మేజర్‌న్యూస్: జీవనది గుండ్లకమ్మ పరిరక్షణకు అధికార యంత్రాంగం ముందుకు రావాలని అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మస్తం త్రిమూర్తులు అన్నారు. అద్దంకి రెవిన్యూ కార్యాలయం వద్ద మంగళవారం మధ్యాహ్నం నిర్వహించిన ప్రత్యేక ప్రజాసమస్యల పరిష్కార వేదికకు చీరాల ఆర్డీవో జి సూర్యనారాయణరెడ్డికి వినతిపత్రం అందిం చారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచనల మేరకు రెవిన్యూ పరంగా దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల్ని తక్షణం పరిష్కరించేందుకు ప్రజావిజ్ఞప్తుల పరిష్కార వేదికను నిర్వహించారు. సుమారు 12మంది తమ అర్జీలను సమర్పించారు. గ్రంథాలయానికి భవన సదుపాయం కల్పించాలని గ్రంథపాలకులు సుగుణారావు, విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి గాడేపల్లి దివాకర్ దత్తు వినతిపత్రం అందించారు. గుండ్లకమ్మ పరిరక్షణ గురించి చీరాల ఆర్డీవో మాట్లాడుతూ ప్రజారంజకమైన పనులు చేసేందుకు అధికార యంత్రాంగం ఎపుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. స్థానికులతో ఒక రోజు సమావేశం నిర్వహించి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే గ్రంథాలయానికి భవన సదుపాయం త్వరలోనే పరిష్కారం. అవుతుందని వెల్లడించారు.తహసీల్దార్ జి.శ్రీచరణ్, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.



# పివిఆర్ చౌదరికి ముఠా కార్మిక సంఘం ఘన నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గత 14 వ తేదీన మరణించిన పివిఆర్ చౌదరికి పట్టణ ముఠా కార్మికులు ఘనంగా నివాళులర్పించారు. సంతాపసభలో పాల్గొనేందుకు కార్మికులందరూ 9 గంటల నుండి 11 గంటల వరకు పని నిలిపివేశారు. ఈ సభకు ఏఐటీయూసీ రాష్ట్రాధ్యక్షులు రవీంద్రనాథ, డిప్యూటీ జనరలసెక్రటరీ వెంకటసుబ్బయ్య, హమాలీఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి అంజిబాబులు హాజరయ్యారు. రాష్ట్రఉపాధ్యక్షులు సుభాన్ నాయుడు అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ సీనియర్ నాయకులు సర్దార్, సిపిఐ సీనియర్ నాయకులు ప్రకాశరావు, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, నగర అధ్యక్షులు కే.అంజయ్య, డిహెచ్‌పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బారావు, ముఠా సంఘ నాయకులు బి.సుబ్బారావు, కార్యదర్శి వెంకటేశ్వర్లు చౌదరిగారిసేవలను కొనియాడారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిగా, నగర సిపిఐ కార్యదర్శిగా ప్రజల సమస్యలపై, కార్మికసమస్యలపై నిరంతరం కృషిచేశారన్నారు. అలుపెరుగని ఆ కమ్యూనిస్ట్ యోధుని మరణం ఏఐటీయూసీ, సిపిఐ లకేగాక, పట్టణ పేదలకు కూడా తీరని లోటు అని కొనియాడారు.

# చంద్రబాబు చెప్పాడు...గోరంట్ల చేశాడు

## ఇద్దరు విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్న గోరంట్ల రవికుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అధైర్య పడొద్దు, మీ ఇద్దరి బిడ్డల భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా ఉంటుంది, శ్రీ హర్షిణి విద్యాసంస్థల ఛైర్మన్ గోరంట్ల రవి కుమార్ మీ ఇద్దరి బిడ్డల చదువుల బాధ్యతను తీసుకుంటాడంటూ ప్రకాశం జిల్లా మద్దిరాలపాడు గ్రామంలో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో నిండు సభలో నిరుపేద తల్లి దండ్రులకు ముఖ్యమంత్రి చంద్ర బాబు హామీ ఇచ్చాడు. మాట ఇచ్చినదే తడవుగా నిరుపేద తల్లిదండ్రులు ఖాజావలి, బీబీ సారల ఇద్దరు పిల్లలలో ఒకరైన పఠాన్ రజియాను శ్రీ హర్షిణి జూనియర్ కళాశాలలో సోమవారం ఇంటర్మీడియట్ చేర్పించారు. ఇంటర్మీడియట్ రెండేళ్లు హాస్టల్‌తో కూడిన విద్యను పూర్తి ఉచితంగా అందిస్తున్నట్లు వారి తల్లిదండ్రులు తెలిపారు. మరొక బాబును మార్టూరులోని శ్రీ హర్షిణి స్కూల్లో పదో తరగతికి చేర్పించ బోతున్నామని బాబుకు కూడా పూర్తి ఉచితంగా విద్యను అందిస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, శ్రీ హర్షిణి విద్యా సంస్థల ఛైర్మన్ గోరంట్ల రవికుమార్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# పొలం పిలుస్తుంది పోస్టర్ ఆవిష్కరణ




పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాలలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో మంగళవారం ఇది రైతు ప్రభుత్వం -'పొలం పిలుస్తుంది' కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం వద్ద పొలం పిలుస్తుంది వాల్ పోస్టులను తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి, సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ ఏవో జవహర్ నాయక్ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. మండలంలోని గ్రామంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రతి ఎకరాకు రైతులు ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని ఈ నెల చివరి వరకు టైం ఉన్నదని ప్రతి రైతు దాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాఖ అధికారులు, తెలుగుదేశం నాయకులు, గ్రామ తెలుగుదేశం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

**పంగులూరులో...**

పంటల గురించి రైతులకు అవగాహన కలిగించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి తెలిపారు. జె.పంగులూరు మండలంలోని రామకూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పొలం పిలుస్తుంది కార్యక్రమం ఆవశ్యకత గురించి రైతులకు ఆయన వివరించారు. ఈసమావేశములో పశువైద్యుడు ఎం.మురళీకృష్ణ , మార్కెటింగ్ శాఖ వారు, వి ఏ ఏ రైతులు పాల్గొన్నారు.

# గుండ్లకమ్మను విస్మరించిన గత పాలకులు

కూటమి ప్రభుత్వంలో గుండ్లకమ్మకు రూ.8కోట్లు కేటాయించాం

సాగు నీటి ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ

త్వరలోనే కాల్వల పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి

విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి





వెల్లంపల్లి, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వ పాలకులు రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పులిచింతల, అన్నమయ్య, గుండ్లకమ్మ ప్రాజెక్టులే ఇందుకు ఉదాహరణలు అని తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా వెల్లంపల్లి పొగాకు బోర్డుకు చేరుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ పొగాకు కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. పూర్తి స్థాయిలో రైతుల పంట కొనుగోలుకు అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటు రిపేరు పనులను స్థానిక రైతు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై మాట్లాడిన మంత్రి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత సాగు నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టుల వారీగా నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా జిల్లాలోని గుండ్లకమ్మ గేటు కొట్టుకుపోయినా నాటి వైసీపీ పాలకులు చోద్యం చూస్తూండిపోయారని మండిపడ్డారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుండ్లకమ్మ ప్రాజెక్టుకు రూ.8కోట్ల నిధులు కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఈ మొత్తంతో ప్రస్తుతం ప్రాజెక్టు గేట్లు మరమ్మత్తులు చేపడుతున్నామని వివరించారు. వైసీపీ నాయకులు గడిచిన మూడేళ్ల నుంచి గుండ్లకమ్మలో చుక్క నీరు కూడా నిలబెట్ట లేకపోయారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 1.75 టీఎంసీలు నీళ్లు నిలబెట్టగలిగాం అని వెల్లడించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు కింద ఉన్న కాల్వల పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనులపై గొట్టిపాటి రవికుమార్, సంబంధిత శాఖ మంత్రి రామానాయుడుతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి రామానాయుడు త్వరలోనే గుండ్లకమ్మ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ పొగాకు బ్లేడ్లను పరిశీలించారు. లో గ్రేడ్ పొగాకును కూడా వెనక్కి పంపకుండా మొత్తం కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశించారు. సాధ్యమైనంత వరకు పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి సూచించారు.

# కార్మికుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

మున్సిపల్ కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

పారిశుద్ధ్య కార్మికులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతినిత్యం సమాజ ఆరోగ్య రక్షణను కోరుకునే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం ఒంగోలు మున్సిపల్ కార్యాలయ ఆవరణ నందు 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమాల్లో భాగంగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్, ఒంగోలు నగర పాలక సంస్థ వారి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరీక్షలకు ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అన్నీ ప్రాంతాల్లో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుచున్నదని, పారిశుద్ధ్య కార్మికులు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలు రకాల వేదికల ద్వారా స్వర్ణాంధ్ర-2047పై అవగాహన కల్పించడం జరుగుతోందని, ఈ ప్రక్రియలో భాగంగా గ్రామసభల ద్వారా, ముఖ్యమంత్రి వీడియో సందేశం ద్వారా, కర పత్రాల ద్వారా, పోస్టర్ల ద్వారా, క్యూబర్ కోడ్ ద్వారా, ప్రతి ఇంటికీ సమాచారం చేరవేయడం ద్వారా, రాష్ట్ర పౌరులందరూ ఈ అభివృద్ధి ప్రక్రియలో భాగస్వాములే కాబట్టి సరైన ప్రణాళిక ద్వారా మీకు మరింత మెరుగ్గా సేవలందించే అవకాశం కల్పించడానికి ప్రజలందరూ తమ అభిప్రాయాన్ని తెలియచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. ప్రజలు తమ అభిప్రాయాలూ తెలుపుతూ స్వర్ణాంధ్ర -2047 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ మన ఆరోగ్య రక్షణ కొరకు పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ కార్డులు కూడా జారీచేయడం జరిగిందని, కష్టపడి పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అండగా వుంటూ వారికి ఇన్సూరెన్స్ కార్యక్రమం కూడా అమలు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఒంగోలు నగర కార్పొరేషన్‌లో 900 మంది విధులు నిర్వర్తించడం జరుగుచున్నారని, వీరంతా భాధ్యతతో పనిచేసి ఒంగోలు నగర ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందిం చేలా కృషి చేయాలని ఈ సంధర్భంగా సూచించారు. వైద్య శిబిరాలను పారిశుద్ధ కార్మికులు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా శాసనసభ్యులు కోరారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ సీఈఓ డా. నితిన్, ఒంగోలు కార్పోరేషన్ ఉప మేయర్ వేమూరి బుజ్జి, ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వేంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. సురేశ్ కుమార్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, పురపాలక శాఖ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# నూకసానికి దామచర్ల అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీకి ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అభినందనలు తెలియజేశారు. మంగళవారం ఒంగోలు మున్సిపల్ కార్యాలయంలో దామచర్లతో పాటు మేయర్ గంగాడ సుజాత, పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యంలు శాలువాతో ఘనంగా సత్కరించారు.



# పదవి రావడంపై నూకసానికి బొద్దులూరి అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నామినేటెడ్ పదవు జాబితాలో ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీకి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం భారతీయ జనతా పార్టీ ప్రకాశంజిల్లా అధికారి ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు నూకసానిను మర్యాదపూర్వకం గా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో ఇంకా రాజకీయంగా ముందుకు వెళ్లాలని, ఇలాంటి పదవులు ఎన్నో అందిపుచ్చుకోవాలని బొద్దులూరి ఆకాంక్షించారు.





# జిజిహెచ్‌లో పొగాకు విరమణ కేంద్రం ఏర్పాటు




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజారోగ్యాన్ని పెంపొందించడం, పొగాకు వాడకం ప్రతికూల ప్రభావాలను ఎదుర్కోవడానికి జిజిహెచ్‌లో పొగాకు విరమణ కేంద్రం ఏర్పాటు చేశామని, పొగాకు వాడకం ద్వారా వచ్చే దుష్ఫలితాలను అరికట్టడంతో పాటు వాటిని త్యజించల్సిన అవసరం వుందని జిజిహెచ్ సూపరిండెంట్ డా. దుర్గా దేవి తెలిపారు. జిజిహెచ్ అవరనలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆమె ప్రారంభించారు. ఎన్ఎంసి ఆదేశాల మేరకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పొగాకు విరమణ అనేది అత్యంత కష్టం అయినప్పటికి వివిధ పద్ధతుల ద్వారా, ఆల్టర్నేటివ్ నికోటిన్ ఇవ్వడం ద్వారా వారు టుబాకో అడ్డిక్షన్ నుంచి బయటపడతారు అని తెలిపారు. సైకియాట్రీ విభాగంలో అనుభవజ్ఞులు అయిన సిబ్బంది అందుబాటులో వున్నారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సైకియాట్రీ విభాగం డాక్టర్ ఐఎల్ లక్ష్మీ నారాయణ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. సాగర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీవిద్య, కె. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పూజిత, సీనియర్ రెసిడెంట్, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి నెలాఖరు నాటికి గృహనిర్మాణాలు పూర్తి చేయాలి

## ప్రత్యేకాధికారి/జిల్లా అటవీశాఖాధికారి ఎల్ భీమయ్య



అద్దంకి, మేజర్‌న్యూస్: గృహనిర్మాణశాఖ ద్వారా మంజూరైన ఇళ్లను వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు పూర్తి చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి/జిల్లా అటవీశాఖాధికారి ఎల్. భీమయ్య అన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద నోడల్ అధికారులు సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మన ఇల్లు మన గౌరవం పేరుతో అన్ని రకాల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు కసరత్తు ప్రారంభించారు. పేదరికంలో ఉన్నవారికి ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా సొంత, ప్రభుత్వ స్థలాల్లో గృహనిర్మాణాలను మంజూరు చేసిందన్నారు. వివిధ కారణాలతో జరిగిన ఆలస్యాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణం నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, లబ్దిదారుల నుంచి గృహ నిర్మాణాన్ని పూర్తిచేసే హామీ తీసుకోవాలన్నారు. అద్దంకి మండలంలో గృహ నిర్మాణ శాఖ ద్వారా మంజూరై వివిధ దశలలో 366 ఇళ్ల నిర్మాణాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవసేన కుమారి హౌసింగ్ ఏఈ కిరణ్ కుమార్ ఉన్నారు.

## తగిన మోతాదులో ఎరువులు వాడండి

### 'పొలం పిలుస్తుంది'లో మండల వ్యవసాయ శాఖ అధికారి కే.రమేష్‌బాబు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాచవారిపాలెం కీర్తిపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి కే. రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల శాఖ శైలజా రాణి పాల్గొని విత్తనాలు నాటే ముందు విత్తన శుద్ధి చేయాలని తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్‌బాబు మాట్లాడుతూ పంటలకు తగిన మోతాదులో మాత్రమే ఎరువులను ఉపయోగించాలని ఎక్కువ మోతాదులో ఎరువులను ఉపయోగించకూడదన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు సబ్సిడీ మీద వ్యవసాయ పరికరాలు జిప్సం,జింక్ లాంటివి తమకు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## నాలుగు గ్రానైట్ లారీలు సీజ్

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మండల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం అర్ధరాత్రి రెండు లారీలు, మంగళవారం రోజు ఉదయం రెండు లారీలను విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం అక్రమంగా గ్రానైట్ను తరలిస్తున్నారన్న సమాచారం అందుకున్న విజిలెన్స్ సి.ఐ. రాఘవరావు సోమవారం అర్ధరాత్రి వెల్లంపల్లి, గుళ్ళాపల్లి మధ్యలో రెండు లారీలు ముడి రాయిని తరలిస్తున్నటువంటి రెండు లారీలను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం రెండు గంటలకు గురవారెడ్డి పాలెం కొస్టాలు మధ్యలో అక్రమంగా గ్రానైట్ స్లాబులు తరలిస్తున్నటువంటి రెండు లారీలను అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు.




## బిజెపి యువ మోర్చా ఆధ్వర్యంలో రక్తదానం



అద్దంకి, మేజర్‌న్యూస్: బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమదాని శ్రీరామ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయ రాజు అద్దంకి పట్టణ యువమోర్చా అధ్యక్షులు నాగండ్ల వెంకటరమణ కార్యనిర్వహణలో మోడీ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా పక్షోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రేపల్లె రెడ్ క్రాస్ సహాయంతో జరిగిన రక్తదాన శిబిరంలో కె ఆర్ కె గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని రక్త దానం చేశారు. వారితో పాటుగా జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, యువమోర్చా నాయకులు కోటి రెడ్డి ,అశోక్, బిజెపి పంగులూరు మండల నాయకులు సురేష్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మండల రామకృష్ణ, సేవపక్షోత్సవాల జిల్లా సహ ఇంచార్జ్ తమ్మన శ్రీనివాసరావు, రాష్ట్ర ఆర్టిజన్ సెల్ కన్వీనర్ బంగారు బాబు, బిజెపి సీనియర్ నాయకులు కొల్లి కోటేశ్వరరావు, మక్కెన శ్రీనివాసరావు, జాగర్లమూడి ఎలమందరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి యువకులను రక్తం దానం చేసేలా ప్రోత్సహించిన యువ మోర్చా నాయకులకు రెడ్ క్రాస్ సంస్థ వారు చిరు జ్ఞాపికను బహుకరించారు.

## సీనియర్ అసిస్టెంట్‌కు ఆర్ఐగా పదోన్నతి

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: సంతమాగులూరు రెవిన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న రామారావు కు ఆర్ఐగా పదోన్నతి కల్పిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా పలువురు అధికారులు రామారావును అభినందించారు

## బాలినేనికి ముస్లింలు సహకరించొద్దు

### – షేక్ మహమ్మద్ బుజ్జి పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ నెల 26వ తేదీన వైసిపి పార్టీని వీడి జనసేనపార్టీ తీర్థం పుచ్చుకుంటున్న వైఎస్ఆర్సీపీ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికీ ముస్లిం సమాజం సహకరించరని ఒక పత్రికా ప్రకటనలో ముస్లిం జాగరణ్ మంచ్ రాష్ట్ర కన్వీనర్ షేక్. మహమ్మద్ బుజ్జి తెలిపారు. అక్రమంగా ప్రజల ఆస్తులు సంపాధించుకున్నాడని, అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్న బాలినేని వాటినుండి తప్పించుకోవడానికే జనసేనపార్టీని అడ్డం పెట్టుకొని పార్టీలో చేరే ప్రయత్నం చేస్తున్నాడని, అటువంటి నీచమైన విధానాలకు ముస్లిం సమాజం దూరంగా ఉండాలని తెలిపారు. ఆర్యవైశ్యుడైన సోమిశెట్టి గుప్తాపై దాడిచేసిన తరువాతే బాలినేని అంతం ఆరంభమైందని తెలిపారు. బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనపార్టీలో చేరితే ముస్లింలు జనసేనపార్టీకి సహకరించరాదని యం.జె.యం తరపున షేక్ మహమ్మద్ బుజ్జి పిలుపునిచ్చారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికార మహోత్సవాలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన మద్దిపాడు అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పౌష్టికాహార మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెక్టార్ సూపర్వైజర్ జి. పద్మలత మాట్లాడుతూ పోషకాహారంతో కూడిన ఆహారాలు అనగా మిల్లెట్స్, ఆకుకూరలు, పండ్లు, పాలు మొదలైన తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. అన్నం కన్నా కూరలు ఎక్కువగా తీసుకోవడం వలన పోషకాహార లోపం ఉండదని తెలియజేయడం జరిగింది.గర్భిణీలకు బాలింతలకు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు సూచించారు.మునగాకు, రాగి జావా, ఆకుకూరలు అంగన్వాడీలో ఇచ్చే పౌష్టిక ఆహార పదార్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, కోమలి, పద్మలతో పాటు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

## సేంద్రీయ ఎరువుల వినియోగం ఎక్కువగా ఉండాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : రైతులు సాగు చేసే పంటలలో రసాయని తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం ఎప్పుడు చేసినట్లయితే అధిక దిగుబడితో పాటు ఆరోగ్యవంతమైన పంటను సాధించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలం అల్లూరు, చింతల గ్రామములో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అదికారి మోహన్ రెడ్డి సాగులో ఉన్న వరి పైరును సందర్శించి సూచనలు చేయడ మైనది తదుపరి గ్రామసభలో మాట్లాడుతూ రసాయనిక ఎరువులు అవసరము మేరకు మాత్రమే వాడాలని, సేంద్రియ ఎరువుల వినియోగము పెంచుకోవడం ద్వారా వరి పంటలో పురుగులు తెగుళ్ళ ఉధృతి తగ్గుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరు పశు సంవర్ధక శాఖ అధికారి శోభ, మత్స్యశాఖ సహాయకులు ఆంజనేయులు, వ్యవసాయ సహాయకులు నాగలక్ష్మి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే మంచి ఆరోగ్యం - పెద్దిశెట్టి వరలక్ష్మీ

### రాజాపానగల్ అంగవ్వాడీ సెంటర్లో 'పౌష్టికాహార మాసోత్సవాలు'

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని 29వ డివిజన్లో రాజా పానగల్ రోడ్ 9 లైన్‌లో అంగన్వాడీ కేంద్రంలో 'పౌష్టిక ఆహార మాసోత్సవాలు' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దిశెట్టి వరలక్ష్మి పాల్గొని మాట్లాడారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని వివరించారు.

## సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ



కనిగిరి, మేజర్‌న్యూస్: సచివాలయం ఉద్యోగులు సమయపాలన పాటించి విధులు సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ప్రజలు ఫిర్యాదు మేరకు మంగళవారం కనిగిరి పట్టణంలోని 7వ సచివాలయాన్ని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. పలు వురు విధులకు గైర్హాజరు కావడం పట్ల సచివాలయ సిబ్బందిపై ఆగ్రహ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మ న్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎంతో ఖర్చు పెట్టి సచివాలయం ఏర్పాటు చేసి ప్రతి శాఖకు ఒక అధికారిని నియమించి ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం లేకుండా మరియు అవినీతికి తావు లేకుండా పనిచేసేందుకే సచివాలయం ముఖ్య ఉద్దేశమ న్నా రు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిం చకుం డా ప్రజలకు అందుబాటులో లేకుండా ప్రభుత్వ పథకాలలో జాప్యం జరిపే అధికారులను గుర్తించి జిల్లా ఉన్నత అధికారులైన జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## టంగుటూరులో 'పొలం పిలుస్తుంది'




టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం మండల వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి స్వర్ణలత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న వ్యవసాయ పథకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దిరాల మమత, బెజవాడ వెంకటేశ్వర్లు, పశువైద్యాధికారి డాక్టర్ విజయ మాధవి, మత్స్య శాఖ అధికారి రవికుమార్, ఎంపీడీవో రత్నజ్యోతి, విద్యుత్ శాఖ ఏఈ రామకృష్ణ, పలువురు వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకులతో సమీక్ష



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం తాహసిల్దార్ వేమూరి ఆదిలక్ష్మి అధ్యక్షతన పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌పై బిఎల్ఓలు రాజకీయ పార్టీల నేతలతోసమీక్ష నిర్వహించారు. మండలంలో పోలింగ్ కేంద్రాల స్థితిగతులు, దెబ్బతిన్న భవనాలు, వసతులు, గ్రామానికి రెండు కిలోమీటర్ల పైన ఉన్న పోనీ కేంద్రాలు, ప్రతి పోలింగ్ కేంద్రంలో 1500 ఓట్లు కన్నా ఎక్కువ ఉండరాదని తదితర వాటికి సంబంధించి సమస్యలు ఉంటే తెలియజేయాలని తాహసిల్దార్ ఆదిలక్ష్మి పేర్కొన్నారు. మండలంలో ఇంటింటా సర్వే ప్రక్రియ 99.91 శాతం పూర్తయినట్టు తాహసిల్దార్ ఆదిలక్ష్మి వెల్లడించారు. నూతన ఓట్లు నమోదు, ఓటర్ ప్రక్రియ సంబంధించి సవరణలు, డెత్ క్లెయిమ్స్, బదిలీలు తదితర వాటిపై ఆదిలక్ష్మి తన ప్రసంగంలో వివరించారు. బిఎల్ఓలు గ్రామాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారంతో ఓటర్ల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ బత్తుల. శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ ఉపేంద్ర, ఎన్నికల కంప్యూటర్ ఆపరేటర్ కే.అనిల్, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, టిడిపి నాయకులు చిట్టెంచెట్టి శ్రీనివాసరావు, కే.ఆంజనేయులు, పి.ఇంద్రబాబు, పి.నారాయణస్వామి చౌదరి, మట్ట పోలిశెట్టి, రావులపల్లి సుబ్బారావు, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని సమీకృత బాలికల వసతి గృహంలో మంగళవారం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి కె.భరత్ చంద్ర నేతృత్వంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చదువు, విజ్ఞానం పెంచుకోవడంతోపాటు బాల్య వివాహాలు అరికట్టేందుకు, పౌష్టికాహార లోపంకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. బాలికలకు సమాజంలో ఎదురయ్యే సమస్యలువాటిని ఎదుర్కొనే విధానంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన రక్షణ విధానాలు, బంగారు బాల్య ంపై అవగాహన కల్పించారు. న్యాయ సేవాధికార సంస్థ చేస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్, వసతి గృహ సంక్షేమ అధికారిణి ఎస్.జయంతి, ప్రకాశం జిల్లా మండల విద్యాధికారుల సంఘం అధ్యక్షులు దేవిరెడ్డి రామి రెడ్డి, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఐ.సి.డి.ఎస్ సూపవైజర్ కె.సుమతి, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవపై అవగాహన



చీరాల, మేజర్‌న్యూస్: భారత ప్రభుత్వ కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ నందలి ఒక విభాగమైన దత్తోపత్ తేంగడి జాతీయ కార్మిక విద్యా,అభివృద్ధి సంస్థ- విజయవాడ ప్రాంతీయ కార్యాలయం వారి సౌజన్యంతో, ఇంటిగ్రేటెడ్ పీపుల్స్ డెవలప్మెంట్ సొసైటీ, చీరాల వారి ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల, సాయి కాలనీ నందు నిర్వహించబడిన 'స్వచ్ఛతా హి సేవ అవగాహన సదస్సు- 2024'లో భాగంగా నిర్వహించబడిన 'విద్యార్థులలో స్వచ్ఛత గురించి నైపుణ్యాభివృద్ధి' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దత్తో పంత్ తేంగడి జాతీయ కార్మిక విద్యా, అభివృద్ధి సంస్థ విజయవాడ ప్రాంతీయ సంచాలకులు ఆర్.రవిశంకర్ హాజరై విద్యార్థినులంతా వ్యక్తిగత పరిశుభ్రతను, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణహితంగా జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించబడిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, బహుమతులను అందజేయటం జరిగినది. ఈ కార్యక్రమానికి ఇంటిగ్రేటెడ్ పీపుల్స్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు యస్.డి.మతీన్ అధ్యక్షత వహించగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ప్రిన్సిపాల్ పివి సుజాత, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని చావలి గ్రామ శివారు కొత్తపాలెం 119 వ బూత్ పరిధిలో రెండవ రోజైన మంగళవారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం 100 రోజు పాలన గురించి కరపత్రాలు అందించారు. శ్రీ కోదండ రామస్వామి దేవాలయం మాజీ చైర్మన్ లంకోజి మల్లేశ్వర రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 100 రోజుల పాలన పట్ల రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రజలు అరాచకాలు, దౌర్జన్యాల నుంచి బయటపడి సుఖశాంతులతో సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు.చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు పెన్షన్లను 4000 రూపాయలకు పెంచి అందించిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రజా రంజక పాలన చేస్తున్న చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో గోపాల వెంకట సుబ్బారావు, లంకోజి శ్రీనివాసరావు, వెలివల ఉపేంద్ర,తోట వెంకటసుబ్బయ్య తదితర క్రియాశీలక సభ్యులు ఉన్నారు.

# పంచాయతీలో కాలువల పూడికతీత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో మంగళవారం పారిశుద్ధ్య నిర్వాహణ కార్యక్రమాలు మండల పరిషత్ ఇఒపీఆర్డీ సుందరరామయ్య అధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక పామూరు ప్రధాన రహదారి(గాలిమిషన్లు) నుండి పెట్రోల్ బంకువరకు ప్రొక్లెయినరుతో కాలువల్లో పూడికతీత చెత్తాచెదారం తీసివేత రహదారుల వెంబడి పిచ్చిమొక్కలు తొలగింపు మురుగు నీరు నిల్వలేకుండా చేయడం తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇఒపీఆర్డీ స్థానిక ప్రజలతో మాట్లాడుతూ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ప్రజలు ఇంటి పరిసరాలలో చెత్తాచెదారం మురుగునీరు కాలువలు పిచ్చిమొక్కలు లేకుండా చూడాలని అదేవిధంగా రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గత కొన్ని రోజులుగా రహదారిపై మురుగునీరు నిలిచి వాహనదారులకు ప్రజలకు ఇబ్బందిగా ఉన్న సమస్యను పరిష్కరించిన అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు ఉన్నారు.

# 29న అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం సంబరాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం ఏర్పడి 60 సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా ఈనెల 29వ తేదీ ఒంగోలు నగరంలో అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం డైమండ్ జూబ్లీ సంబరాలు నిర్వహిస్తున్నట్లు గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు డాక్టర్ బాలాజీ నాయక్ తెలిపారు. ఈ నేపథ్యంలో వీటన్నిటిని గుర్తు చేస్తూ డైమండ్ జూబ్లీ సంబరాల సందర్భంగా జరిగే సమా వేశంలో చర్చించడం జరుగుతు ందన్నారు. జూబ్లీ సంబరాలకు ముఖ్య అతిథులుగా మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సం ధ్యారాణి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్, ఆల్ ఇండియా ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ చైర్మన్ ఇండ్ల ఆంజనేయులు, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు పివి రమణ, ఆల్ ఇండియా ఎస్టి ఎంప్లాయిస్ జాతీయ ప్రధాన కార్యదర్శి హరి రామ్ నాయక్, ఆల్ ఇండి యా ఎస్టి ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ చైర్మన్ యాకసిరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్షులు స్వరాభి సత్యనారాయణ, ఒంగోలు టూ టౌన్ సిఐ మేడా శ్రీనివాసరావు, తదితరులు హాజరవుతారన్నారు. కావున జిల్లాలోని గిరిజనులులతోపాటు ఆయా సామాజిక వర్గాలకు చెందిన వారు హాజరై తమ సమస్యలను విన్నవించు కోవాలని బాలాజీ నాయక్ తెలిపారు.

## తోటవారిపాలెంలో 'పొలం పిలుస్తుంది'



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య వ్యవసాయాన్ని లాభసాటిగా నడిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పొలం పిలుస్తోంది' ప్రతి మంగళ బుధవారాలలో వ్యవసా య అనుబంధ శాఖల అధికారులు శాస్త్రవేత్త లు ప్రజాప్రతినిధులు పొలం బాట పం ట సాగులపై చర్చలు రైతుకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమా చార పరిజ్ఞాన్ని చేరువు చేయటం వ్యవ సాయ అనుబంధ శాఖల పథకాలపై అవగాహ న కల్పించడం తక్కువ పెట్టుబ డి అధిక ఉత్పత్తి ఎక్కువ నికర ఆదాయం దిశగా ప్రోత్సహించడం జరుగుతుంది.

## సాయిబాబా వృద్ధాశ్రమంలో అన్నదానం



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని వెంకట చలం పల్లి వాస్తవ్యులు పానెం నాగిరెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా దర్శి శ్రీ షిరిడి సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానాన్ని మంగళవారం నిర్వహించారు. పండ్లు, మిఠాయిలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా భార్య పానెం రాజేశ్వరి కుమారులు సాయి మనోహర్ రెడ్డి తనీష్ రెడ్డి, కర్ణ శ్రీనివాసరెడ్డి కర్ణ చెన్నమ్మ, రామంజనేయరెడ్డి, దేవకీలు పాల్గొన్నారు.

## మండలంలో 'పొలం పిలుస్తుంది'



ఉలవపాడు, మేజర్‌న్యూస్: పొలం పిలు స్తుంది కార్యక్రమం వ్యవసాయ అనుబంధ శాఖలతో కలిపి ఉలవపాడు సచివా లయం-2లో మంగళవారం నిర్వహి ంచారు. వ్యవసాయశాఖలో ఈ పంట, ఈకేవైసీ ప్రాధాన్యత, ప్రధాన మంత్రి కిసాన్, వరిలో కొత్త రకాల గురించి వ్యవసాయాధికారిణి బి తిరుమల జ్యోతి వివరించారు. మామిడి తోపాటు కూర గాయల సాగు సబ్సిడీ వివరాల గురించి ఉద్యానవన శాఖాధికారిణి బి.జ్యోతి తెలిపారు. మత్స్యశాఖలో సబ్సిడీ,నే చుర ల్ ఫార్మింగ్ పై లక్ష్మణ్ నాయక్, కషాయాల తయారీ ఆర్గానిక్ ఫార్మిమింగ్‌పై బి.రమేష్, అరుణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రాచగర్ల సుబ్బారావు, సర్పంచ్ మానికల పాల్గొన్నారు.

# ఎస్ఐ సుమన్‌ను కలిసిన టిడిపి నాయకులు




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: స్థానిక పోలీసుస్టేషన్ యస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆర్.సుమన్‌ను మంగళవారం మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య అధ్వర్యంలో మండలానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు కలిసి శాలువాలతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలను పరిష్కరించాలని యస్ఐను కోరగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరు సహకరించాలని అదే విధంగా గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిర్మూలించడానికి కృషిచేస్తానని ప్రజాసమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక కృషిచేస్తానని తెలిపారు.

యస్ఐను కలిసినవారిలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు యన్.సి.మాలకొండయ్య, పాములపాటి నరసయ్య, బొబ్బూరి రమేష్, పోకల మాల్యాద్రి, బి.వెంకటరామయ్య, ఏ.రామకృష్ణంరాజు, బోయిన మాలకొండయ్య, బి.వెంకటాద్రి, బి.రవణయ్య, డి.తిరపతయ్య, పలువురు స్థానికులు ఉన్నారు.

## క్విస్‌లో ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని వెంగముక్కపాలెంలో క్విస్ ఫార్మసీ కాలేజ్ నందు నేడు ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల యాజమాన్యం డాక్టర్ నిడమనూరి సూర్యకళ్యాణ చక్రవర్తి, డాక్టర్ గాయత్రి పర్యవేణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెహ్రూ యువజన కేంద్రం ఆఫీసర్ కమల్జా పాల్గొన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని, ఎన్ఎస్ఎస్ అంటే ప్రజలకు సేవ చేయటం అని అన్నారు. అనంతరం ప్రతిభ కనపరిచిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రశంసా పత్రాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కిషోర్ బాబు, అధ్యాపకులు డాక్టర్ జాలయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ ధన మూర్తి గారు పాల్గొన్నారు.

## ఉభయ దేవాలయాలను దర్శించుకున్న ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: దేశ చరిత్రలోనే స్వయంభుగా వెలసి ప్రసిద్ధిగాంచిన శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి, శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయాలను మంగళవారం ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గ అధికార ప్రతి ఇంచార్జ్ గూడూరిఎరిక్షన్ బాబుకు దేవస్థానం ఆలయ ప్రధాన అర్చకులు విశ్వం నారాయణ శర్మ, ప్రసాద్ శర్మలుకార్య నిర్వహణ అధికారి చెన్నకేశవరెడ్డి సాదరంగా ఎదురేగి పూలమాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అనంతరం శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి శ్రీ చక్ర పీఠవద్ద ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ స్వామి ప్రత్యేక కుంకుమార్చన లు చేసి తీర్థ ప్రసాదాల ను అందించి ఆశీర్వదించారు. కార్యక్రమం అనంతరం శేష వస్త్రాలను ఎరిక్షన్ బాబుకు ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ స్వామి, ఈవో చెన్నకేశవరెడ్డిలు బహుకరించారు. ఈపూజా కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల వల రాజు యాదవ్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దేవినేని చలమయ్య, తదితరులు ఎరిక్షన్ బాబుతో ఉన్నారు.

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, జరిమానా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నిందితుడికి శిక్ష పడటంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు. ఒంగోలులోని బాలాజీరావుపేటకు చెందిన ముప్పాల వెంకట సుబ్బారావు (43) అనే వ్యక్తి మహిళలతో ఎక్కువగా సన్నిహితంగా ఉండే అలవాటుతో అతను గుంటూరు జిల్లా, నకరికల్లు మండలం, బాలాజీనగర్ తండాకు చెందిన ఆటోడ్రైవర్ రమావత్ యేసు నాయక్ (27)ను సంప్రదించి కాల్ గర్ల్స్‌ను ఏర్పాటు చేసుకునేవాడు. ఆక్రమంలో వారి ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. 3.12.2016న వెంకట సుబ్బారావు చెందిన సెల్‌ఫోన్ దుకాణానికి యేసు నాయక్ వెళ్లగా ఒక కస్టమర్ నుండి వెంకట సుబ్బారావు రూ.50,000 తీసుకోవటం చూశాడు. డబ్బుపై ఆశ కలిగిన యేసు నాయక్ పక్కా ప్లాన్ వేసి 03.12.2016న రాత్రి 10 గంటలకు మంగమూరు డొంక వద్ద ఉన్న సుబాబుల్ గార్డెన్ వద్ద ఒక మహిళ ఉందని మాయమాటలతో నమ్మించి మద్యం సేవించి ఉన్న సుబ్బారావుని అక్కడికి తీసుకువెళ్లి పథకం ప్రకారం కత్తితో దాడి చేసి ఛాతి, తల, భుజం, పొట్ట తదితర భాగాలపై విచక్షణారహితంగా పొడిచి అతన్ని హత్య చేసి, అతని నుండి 3 సెల్ ఫోన్లు, సెల్ షాప్ కీలు, బ్యాంకు ఖాతా పుస్తకం, ఏటీఎం కార్డు, నగదు ఉన్న పర్సు, సిమ్‌కార్డులు తీసుకొని శరీరంపై పెట్రోల్ పోసి నిప్పంటించి వెళ్లిపోయిన ఘటనలో సంతనూతలపాడు పీఎస్‌లో కేసు నమోదు చేయగా అప్పటి ఒంగోలు రూరల్ సీఐ మురళీకృష్ణ అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి నిందితుడుని అరెస్టు చేసి రిమాండుకు పంపించి, కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. సదరు కేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్టులో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన అప్పటి ఒంగోలు రూరల్ సీఐ మురళీకృష్ణ, ఎస్సై హుస్సేన్ బాషా, కోర్టులైజన్ ఏఎస్ఐ పి.శ్రీనివాసరావు, ఎస్ఎన్‌పాడు కోర్టు కానిస్టేబుల్ కె.వెంకట్రావులను ప్రకాశం జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## 29వ డివిజన్‌లో 'ఇది మంచి ప్రభుత్వం' ప్రచారం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని 29వ డివిజన్‌లో అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర-వరలక్ష్మి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, పార్టీ శ్రేణులు 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం పరిపాలన 100 రోజులు పూర్తి అయిన శుభ సందర్భంగా డివిజన్లో ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు,స్టిక్కర్లు అందించి కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి లాక్రోస్ పోటీలకు ఎంపికైన పేస్ విద్యార్థిని

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం కంప్యూటర్ ఇంజనీరింగ్ చదువుతున్న ఎస్కే ఫాతిమా గత నెలలో31/08/24-01/09/24 రాష్ట్రస్థాయి పోటీలు కర్నూలు జిల్లాలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు ప్రకాశం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి అందులో అత్యంత అద్భుత ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానాన్ని కేవలం చేసుకున్నారు. ఈనెల 26 నుండి 30 వరకు ఆగ్రాలో జరగబోయే జాతీయస్థాయి లాక్రోస్ పోటీలకు పేస్ కళాశాల విద్యార్థిని రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నది. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో అభినందన సభను ఏర్పాటుచేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ మద్దిసెట్టి శ్రీధర్ గెలుపొందిన ఎస్కే ఫాతిమాను అభినందించి ఆమెకు పదివేల రూపాయలు బహుకరించారు. విద్యార్థిని విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన పెంపొందించుకొని వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. కళాశాలలో క్రీడల్లో విద్యార్థిని విద్యార్థులకు నైపుణ్యాలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ.వీ.కే. మూర్తి, డీన్ ఆఫ్ అకాడమీ డాక్టర్ సి.వి. సుబ్బారావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్. వీరాంజనేయులు, ప్రథమ సంవత్సర డీన్ డాక్టర్ సుబ్బారావు, విభాగాధిపతులు రవీంద్ర, ఎస్కే షరీఫ్ ఫిజికల్ డైరెక్టర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు 30 శాతం ఐఆర్ ప్రకటించాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగులకు 30 శాతం ఐఆర్ ప్రకటించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పర్రె వెంకట్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సునీత కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. శ్రీదేవిని కలిసి సభ్యత్వ నమోదు చేయడం జరిగింది. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్రె వెంకటరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఐఆర్ 30 శాతం ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పల్లె తిరుపతి స్వామి, మండల అధ్యక్షులు నన్నేసాని భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి కొపోలు కిషోర్ కుమార్, ట్రెజరర్ చెక్క కోటేశ్వరరావు, చిటితోటి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## లంక దినకర్‌కి అభినందనలు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాలలో బిజెపి అధ్యక్షుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 20- పాయింట్ ఫార్ములా కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి లంక దినకర్‌కి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి మండల అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి, బొచ్చు కోటిరెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెద్దారవీడు మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వెల్లల చెరువులో పొలం పిలుస్తోంది కార్యక్రమం

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని వెల్లల చెరువు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్టూరు ఏ డి ఏ శ్రీనివాసరావు హాజరై రైతులకు వ్యవసాయ పద్ధతులలో ఆధునిక వ్యవసాయ పద్ధతుల పట్ల అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి ఏవో అంజిరెడ్డి స్థానిక అధికారులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఫ్లెక్సీలు చించిన ఆర్ఆర్ఆర్‌పై చర్యలు తీసుకోవాలి

### వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో బిల్లా చెన్నయ్య ఫిర్యాదు



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీలు చించిన ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజుపై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య డిమాండ్ చేశారు. ఆయనపై అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఒంగోలు వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఏలూరు పాడు గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్సీలు చించడం సిగ్గు చేటు అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్యతో పాటు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బత్తుల వెంకట్రావు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బి. సుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి బడుగు శశికుమార్, మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్కెఆర్ బధిరుల ఆశ్రమ పాఠశాల తనిఖీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎస్ఆర్‌కె బధిరుల ఆశ్రమ పాఠశాలను మంగళవారం ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్, వయోవృద్ధుల శాఖ ఆఫీసర్ అర్చన సందరించడం జరిగింది. వారితో పాటు డిఇఓ డి.సుభద్ర, మైనార్టీ ఆ వెల్ఫేర్ ఆఫీసర్, డిప్యూటి కలెక్టర్ నారాయం, చీమకుర్తి యంఇఓ శివాజి, జైట్కాలేజి ప్రిన్సిపాల్ సుబ్బారావు సందర్శించారు. బధిరుల విద్యార్థులకు అందిస్తున్న విద్యను, వసతిని, వారికి అందించే సౌకర్యాలను తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి పలు సుంచనలు చేశారు. ఎస్కెఆర్ బధిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యను, వసతిని మెచ్చుకున్నారు. పిల్లల క్రమశిక్షణ చాల బాగుందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్కెఆర్ బధిరుల ఆశ్రమ పాఠశాల కరస్పాండెంట్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

## చెట్లును తొలగించిన ఎస్ఐ నాగరాజు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అద్దంకి దర్శి ప్రధాన రహదారిలో చిల్ల చెట్లును ఎస్ఐ వై.నాగరాజు తొలగింప చేశారు. చిల్ల చెట్లుతో మార్జిన్ నిండి పోవటంతో మలుపుల వద్ద తరుచు ప్రమాదాలు జరుగుతువుండేవి. ఎస్ఐ నాగరాజు మంచి మనస్సుతో తన సొంత డబ్బులతో చిల్ల చెట్లును తొలగించారు. పులిపాడు వద్ద నుండి శంకరా పురం వరకు ప్రధాన రహదారిలోని చిల్లచెట్లును తొలగిం చారు. ఎస్ఐను ప్రజలు, వాహన చోదకులు అభినందిం చారు.

## పౌష్టికాహార మాసోత్సవాలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా ఉలవ పాడు మండలం కరేడు పంచాయతీలోని భట్టి సోమ య్యపాలెం, చిన్న పల్లెపాలెం, చాగొల్లు గ్రామాల్లో పౌష్టికా హారంపై బాలింతలకు, గర్భవతులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నాగలక్ష్మి, విజయలక్ష్మి పాల్గొని మాట్లా డుతూ గర్భవతులు, బాలింతలు, పిలల్లు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రక్తహీనత బారిన పడకుండా పిల్లలు ఎదుగుదల ఉంటుందని చెప్పారు. పౌష్టికాహారం తీసుకో వడం వల్ల ఆరోగ్యవంతంగా ఉంటారని, 1000 రోజుల ప్రాముఖ్యత, పరిసరాల పరిశుభ్రత గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సతుకుపాడు 'స్వచ్ఛత హి సేవా'




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సతుకుపాడు గ్రామంలో మంగళవారం జరిగిన ఊరకుంట చెరువులో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం ఐటిసి ఎమ్మెస్‌కే నుండి సాయి గౌతమ్ సెర్ఫ్ సమస్త నుండి ప్రాజెక్ట్ ఇంచార్జ్ ధనుంజయ్ సచివాలయ సిబ్బంది నీటి కుంట సంఘం సభ్యుల సమక్షంలో చెరువు శుభ్రం చేయడం కార్యక్రమం నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఎటువంటి వ్యాధులు చూడకుండా గ్రామా కార్యక్రమాలు నిర్వహించినట్టు ఆ గ్రామ ప్రజలు తెలిపారు.

# ఫలహారంగా పంచాయతీ నిధులు స్వాహా





కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి పంచాయతీ నిధులను ఎన్ని విధాలుగా తీయవచ్చు అన్ని విధాలుగా తీసి ప్రజాధనాన్ని దుర్వినియోగ పరచి ప్రభుత్వానికి ప్రజలకు తప్పుడు లెక్కలు చూయిస్తు అక్రమార్జనే ధ్యేయంగా పెట్టుకున్న కొండేపి పంచాయతీ సెక్రెటరీ బిళ్ళ అంకయ్యపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే కొండేపి పంచాయతీలో బీసీ కాలనీకి చెందిన పచ్చవ శ్రీను అనే వ్యక్తి రోజువారి కూలి పనులు చేసుకుంటూ సీజనల్ వారీగా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగించే వ్యక్తిని సదరు సెక్రెటరీ కాంట్రాక్టర్‌గా సృష్టించి అతని పేరు మీదకి పంచాయతీ నిధులు లక్షల రూపాయలు బదలాయించి రెండో కంటికి తెలియకుండా స్వాహా చేశారు అంతేకాకుండా పచ్చల శీను కొండేపి పంచాయతీలో క్లాక్ మిత్రగా వీధులు ఉడ్చినట్లుగా రికార్డులు పేరు నమోదు చేసి సియఫ్‌యంయస్ లబ్దిదారుని సంఖ్య 1006905172 లో ప్రతినెలా అతని బ్యాంకు ఖాతాకు నగదును బదిలీ చేయడం జరిగింది అంతేకాకుండా శీను కొండేపి లో జంగిల్ క్లియరెన్స్ చెత్త దిబ్బలు ఎత్తినట్లుగా ఇతర పనులు చేసినట్లు సృష్టించి అతనికి కొండేపిలో ఉన్నటువంటి ఎస్‌బిఐ ఖాతా నెంబర్ 34439547703కి లక్షల రూపాయలు జమ చేయడం జరిగింది అదేవిధంగా ప్రజా ఆరోగ్య పరికరాలు కొనుగోలు చేసినట్లు గాయత్రి ఎంటర్ప్రైజెస్ వారి పేరు మీద కెనరా బ్యాంక్ అకౌంట్ నెంబర్ 120015409947కి రెండు లక్షల 17 500 రూపాయలు జమ చేయడం జరిగింది ఈ సెక్రెటరీ ఏ పంచాయతీలో పనిచేసిన ఆ పంచాయతీలో అవినీతి అక్రమాలు కోకొల్లలుగా ఉన్నాయని ప్రజలు అంటున్నారు సార్ పని చేసిన ప్రతిచోట ఒక అసిస్టెంట్ ఉండాల్సిందే ఎందుకంటే ప్రజల సొమ్మును అక్రమంగా వాళ్ళ పేరు మీదకి బదలాయించి సొమ్ము చేసుకోవడానికి అందులో భాగంగానే కొండేపి యంపిడిఓ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ పనిచేస్తున్న మొచర్ల కిరణ్ కుమార్ పచ్చవ శ్రీను పచ్చవ ప్రవీణ్ తదితరుల పేర్ల మీదకి లక్షల రూపాయల ప్రజాధనాన్ని బదలాయించడం జరిగింది. ఏది ఏమైనా కొండేపి పంచాయతీ సొమ్మును సెక్రెటరీకి అనుకూలంగా ఉన్నవారి పేర్ల మీదకు నిధులు జమ చేసి సొమ్ము చేసుకున్నరని ప్రజలు అంటున్నారు. ఈ విషయమును జిల్లా ఉన్నతాధికారులు లోతుగా పరిశీలిస్తే సెక్రెటరీ చేసిన అవినీతి కోట్లల్లో బయటపడే అవకాశం లేకపోలేదని మండల ప్రజలు అంటున్నారు. ఇకనైనా సంబంధిత జిల్లా అధికారులు ఈ అవినీతి అక్రమాలపై ఎంక్వాయిరీ చేసి ప్రజలకు చెందాల్సిన ప్రజాధనాన్ని తిరిగి ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుకుంటున్నారు.

# 'ఇది మంచి ప్రభుత్వం' కరపత్రాలు పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం వందరోజుల పాలన తెలియజేయడానికి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ కార్యక్రమం మంగళవారం మండలంలోని వి.బైలు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం కోసం పలు హామీలు అమలు చేసినట్లు అందులో భాగంగా పింఛన్లు 1000 రూపాయలు పెంచి 4000 రూపాయలు చొప్పున అందిస్తున్నట్లు అంతేకాకుండా ఎన్నికల సమయ కాలంలో నెలకు వెయ్యిచొప్పున మూడునెలలకు మూడు వేలు కలిపి అధికారం చేపట్టిన మొదటినెలలో ఏడువేల చొప్పున అందజేసినట్లు ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డియస్సీ నోటిఫికేషన్ ఇచ్చినట్లు భవన నిర్మాణ కార్మికులకు సామాన్యులకు భారం కాకుండా ఉచిత ఇసుకవిధానం పేదలకు కడుపునిండా తక్కువ ధరకు భోజనం పెట్టడానికి రాష్ట్రవ్యాప్తంగా 175 అన్నాక్యాంటీన్లు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గతప్రభుత్వ సైకోపాలనలో రైతుల భూములను లాకునేందుకు తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ రద్దుచేసినట్లు పంచాయతీలకు నిధులు విజయవాడ వరద బాధితులకు అండగా నిలిచి సామాన్యస్థితికి తీసుకురావడంలో ప్రభుత్వం చేసినకృషిని వివరించి మంచిప్రభుత్వానికి నిదర్శనం ప్రభుత్వ వందరోజుల పరిపాలన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ సారె వెంకటసుబ్బయ్య, జమకాల ఓబయ్య, బసివి వెంకటసుబ్బయ్య, సచివాలయం సిబ్బంది, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి



పామూరు, మేజర్‌న్యూస్: గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సీఎం నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని తెలుగుదేశం ఐ టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మార్నేని రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ అయ్యవారిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మార్నేని మల్యాద్రి అన్నారు. ఎమ్మెల్యే ఉగ్ర పిలుపుమేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి ఆదేశాల మేరకు అయ్యవారిపల్లి పంచాయ తీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మార్నేని మాలకొండయ్య, కందుల పిచ్చిరెడ్డి, బాసు శ్రీనువాసులురెడ్డి, మన్నం వెంకటేశ్వర్లు, బండారు రాజా, జింకా మధు, చీమ లదిన్నె సుమంత్, బోడా రవణ య్య, పత్తిపాటి నరసింహ, రాచపూడి యా కోబు, జడా చిట్టిబాబు, జడా ప్రకాశం, గుంటగాని బాబు, జడా ఇస్రాయేల్, యాసా రపు మాలకొండయ్య, గుంటగాని ఎలేష్, సచివాలయ సిబ్బంది స్వాతి పాల్గొన్నారు.

## దామచర్ల సత్యకు సన్మానం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నామినేట్ పదవులు భాగంగా కొండేపి నియోజకవర్గ టిడిపి యువ నాయకుడు రాష్ట్ర టిడిపి కార్యవర్గ కార్యదర్శి దామచర్ల సత్యాకు ఆంధ్రప్రదేశ్ పోర్టు మారి టైం కమిటీ చైర్మన్గా ప్రకటించడంతో జరుగుమల్లి మండలం నందలూరు గ్రామం టిడిపి సీనియర్ నాయకుడు టిడిపి సీనియర్ నాయకుడు కోనూరి సుబ్బారావు దామచర్ల సత్యకు శాలువాతో ఘనంగా సత్కరించారు. మరి ఎన్నో ఇటువంటి ఎన్నో ఉన్నతమైన పదవులు పొందాలంటూ ఆకర్షించారు.

# ఘనంగా ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావ దినోత్సవం




ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ జి.లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ దశ నుంచే సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై.సుధాకర బాబు మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావ దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. వాలంటీర్లు సామాజిక స్పృహ పర్యావరణ పరిరక్షణ, సేవా తత్ప రత, దేశభక్తి కలిగి ఉండాలని తెలిపారు. కళాశాలలో వాలం టీర్లు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను గురించి తెలిపి, రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని వాలం టీర్లకు పిలుపు నిచ్చారు. అలాగే జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జి.గోపీ చంద్ ప్రకాష్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం నిర్వహి ంచారు. వాలంటీర్లకు ప్రోత్సాహక బహుమతులు అందజే శారు. ఈకార్యక్రమములో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# 'మన ఇల్లు - మన గౌరవం' మండల స్థాయి సమావేశం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మన ఇల్లు మన గౌరవం ప్రోగ్రాంలో భాగంగా మండల స్థాయి సమావేశం మండల స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి అధ్యక్షతన జరిగింది. సోమవారం మండల జరిగిన సమావేశంలో హౌసింగ్ ఏఈ ఎం.వెంకటస్వామి మన ఇల్లు మన గౌరవం ప్రోగ్రాం ప్రాముఖ్యతను, 28వ తేదీ జరపవలసిన హౌసింగ్ లబ్ధిదారుల అవగాహన సదస్సులను గూర్చి వివరించారు. తదుపరి మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో రాఘవేంద్రులు హౌసింగ్ పురోగతిపై సమీక్ష జరపడం జరిగింది. కార్యక్రమంనకు తాసిల్దార్ ఆదిలక్ష్మి, ఎన్.ఆర్.ఈజిఎస్ ఏపీవో వాసంతి సిబ్బంది, ఏపీఎం సుధాకర్ సిబ్బంది, మండలంలోని అందరు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# పచ్చిరొట్టె వాడుక ప్రయోజనాలపై రైతులకు అవగాహన

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: వచ్చే విత్తనాలపైలను పూత దశల కలియ దున్నడం వలన అందులో ఉండే నత్రజని పోషకం ప్రధాన పంటలకు ఉపయోగపడి పంటలలో రసా యనిక ఎరువులు వినియోగానికి తగ్గించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని జరుగుమల్లి గ్రామపం చాయతీ పరిధిలో పంగులూరివారిపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ వరి నారు మడి పరిశీలించి నారుమడి గురించి వివరించారు. నాట్లు వేసిన తరువాత ప్రధానంగా వచ్చే ఆగు చుట్టూ పురుగును చాలా వరకు నివారించవచ్చని ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు. పశువైద్యాధికారి డాక్టర్ శ్రావణి పాల్గొన్నారు.

## బిసిల పక్షపాతి సీఎం చంద్రబాబునాయుడు

### బత్తుల వెంకటేష్ యాదవ్



పొదిలి, మేజర్‌న్యూస్: బీసీల కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, మంగళవారం విడుదల చేసిన నామినేటెడ్ పదవుల్లో బీసీలకు పెద్దపీట వేశారని ప్రకాశం జిల్లా టిడిపి యువ నాయకులు బత్తుల వెంకటేష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీల కోసం గత ఐదేళ్లుగా నిరంతరం శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ యాదవ్ కు ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గా పదవి ఇవ్వడం చాలా ఆనందదాయకమని, అలాగే కష్టపడే ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తారని ఈ పదవులు చూస్తుంటే అర్థమవుతుందని రాష్ట్రంలో నామినేట్ కార్పొరేషన్ పోస్టుల్లో 90 శాతం ఎస్సీ ఎస్టీ బీసీలకు స్థానం కల్పించడం దేశంలో ఏ నాయకుడు చేయలేదని కొనియాడారు. చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని అనిపించుకున్నారు.అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ బీసీల కోసం నిరంతరం పోరాడి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన నూకసాని బాలాజీ కృషి మరువలేనిదని, ప్రతి కార్యకర్తకు భరోసానిస్తూ నేనున్నా నన్ను ధైర్యం నింపిన వ్యక్తి నూకసాని బాలాజీ అని,ఆయన కృషి వల్లనే ఈరోజు జిల్లాలో ఏడు కు ఆరు సీట్లు కైవసం చేసుకున్నామని అలాంటి వ్యక్తికి ఈరోజు ఈ పదవి రావడం మాకు చాలా ఆనందకరంగా సంతోషాన్ని చేకూర్చినట్లు అయింది. మా అధ్యక్షులు బాలాజీపై నమ్మకం ఉంచి మహోత్తరమైన బాధ్యతను అప్పగించినందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, అలాగే రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్ల శ్రీనివాసరావు లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## యునైటెడ్ ఎలక్ట్రిటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : యునైటెడ్ ఎలక్ట్రిటీ ఎంప్లాయీస్ యూనియన్ ప్రకాశం రీజియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఐ. శ్రీనురెడ్డి, దండెరవికుమార్‌లు ఎన్నికైయ్యారు. మంగళవారం విద్యుత్ సూపరెండెంట్ కార్యాలయంలో ఈఈ టెక్నికల్ హైమావతికి యూనియన్ నూతన కార్యవర్గ పరిచయం, సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. పెండిగ్‌లో వున్న పెయిడ్ హాలిడేస్, టిఎ బిల్లులు, ఇంక్రిమెంట్లు విడుదల చేయాలని, జీతాలలో కోత విధించిన వారికి కలపాలని కోరారు. అలాగే యూనియన్ రీజియన్ గౌరవాధ్యక్షులుగా సిటు జిల్లా ఉపాధ్యక్షులు జీవి కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, నాగేశ్వరరావు, నాగాంజనేయులు, పూర్ణ, సహాయ కార్యదర్శులుగా సుధాకర్, ఖాసింవలి, పాపారావు, వీరాంజనేయులు, అడ్వైజర్స్‌గా రాగయ్య, నరసింహారావులు ఎన్నికైయ్యారు.

## రైతులతో భూసార పరీక్షలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని మేడపి, ఎండురివారిపాలెం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన మంగళవారం వ్యవసాయ, అనుబంధశాఖల ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నుండి అమలు అవుతున్న పథకాలు అన్నదాత సుఖీభవ, భూసార పరీక్షలు, పంట నమోదు, రాయితీపై బిందు సేద్య పరికరాలు మొదలగు అంశాలు గురించి వివరించారు. అనంతరం క్షేత్ర ప్రదర్శన నిర్వహించి పంటలలో గల చీడ పీడలను గుర్తించి వాటి యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు, పశు సంవర్ధ సిబ్బంది, మత్స్య శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




# వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యం

### గ్రామాల అభివృద్దే కూటమి లక్ష్యం: ఎమ్మెల్యే ముత్తుముల

కంభం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో గ్రామాలను అభివృద్ధి చేయటమే ఎన్డీఏ ప్రభుత్వం లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా 5వ రోజు కంభం మండలం, "తురిమెళ్ళ" గ్రామ పంచాయతీలో నిర్వహించిన ప్రజావేదికలో పాల్గొ న్నారు. మొదటగా గ్రామంలోని ఆర్‌బికె సెంటర్‌లో ఏర్పాటు చేసిన 'పొలం పిలుస్తుంది' కార్యక్రమంలో పాల్గొని ఆర్‌బికె ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ప్రజావేదిక సభలో వారు మాట్లాడుతూ నాడు వైసిపి పాలనలో గ్రామ పంచాయతీల అభివృద్ధిని గాలికి వదిలేసి సర్పంచ్ అధికారాలను నిర్వీర్యం చేశారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీసం గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లిన దాఖలాలు కూడా లేవన్నారు. సభ అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాదా సుభద్ర, జడ్పీటీసీ కొత్తపల్లి జ్యోతి, మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, మండల పార్టీ అధ్యక్షులు



తోట శ్రీను, కేతం శ్రీను, గోన చెన్నకేశవులు, మహిళా అధ్యక్షురాలు మహాలక్ష్మి, రైతు అధ్యక్షులు శ్రీను, మండల స్పెషల్ అధికారి సైమన్, రెవిన్యూ అధికారి కిరణ్, పంచాయతీ రాజ్ డీఈ సుబ్బారెడ్డి, మండలంలోని అన్నీ విభాగాల అధికారులు, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత: ఎమ్మెల్యే ఉగ్ర

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం ఎమ్మార్వో కే.లలిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే డైనమిక్ లీడర్ సరైనోడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కనిగిరి పేద ప్రజల బాధలు తీర్చాలంటే ప్రతి ఒక్కరికి విద్యా వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నానని అన్నారు. ప్రభుత్వం 100 రోజులు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో పలు మార్పులు తీసుకువచ్చారని మన జాతీయ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రోజుకు 18 గంటలు పని చేస్తూ ప్రతి ఒక్కరిని బాధ్యతగా పనిచేసే విధంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. గత మూడు నెలల్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పింఛన్ తొలి నెలలోనే ఏడు వేల రూపాయలు ప్రతినెల 4 వేల రూపాయలు ఇంటి వద్దకే పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే మెగా డీఎస్సీ జనవరిలో జరుగుతుందని రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ప్రారంభించడం జరిగిందని విజయవాడ వరద బాధితులకు 75 సంవత్సరాల వయస్సు ఉన్న మన ముఖ్యమంత్రివర్యులు వరదల్లో తిరిగి ప్రతి ఒక్కరికి ఆకలి బాధలు తీర్చాడు. అలాగే టైటిల్ యాక్టు రద్దు చేసి పేదవారి భూమిని కాపాడారన్నారు. ధాన్యం కొనుగోలు చేసే కార్యక్రమం ప్రారంభించారన్నారు. మండల ప్రజలు ప్రతి ఒక్కరూ పనిచేసే వ్యక్తికే ఓటు వేయాలని అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరూ చదువుకొని ఉండాలని చదువుకున్న వ్యక్తినే రాజకీయాల్లోఎన్నుకోవడం మంచిదని తెలియజేశారు గాంధీ పుట్టిన రోజున తల్లి బిడ్డల సంరక్షణ తీసుకువస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలుకూరి దేవకరణమ్మ, మండల పార్టీ



అధ్యక్షుడు సాని కొమ్ము తిరుపతిరెడ్డి తహసిల్దార్ దిలీప్ కుమార్ ఎంఈఓ గుర్రం పెద్దిరాజు కొండారెడ్డిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు గుమ్మ కొండయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు రమణారెడ్డి హనుమంతుని పాడు ఎంపీటీసీ సభ్యులు ఉడుముల సుబ్బారెడ్డి దొడ్డి చింతల సర్పంచ్ గాయం బ్రహ్మారెడ్డి తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కూడలి అరుణాదశరథ మండల ప్రధాన కార్యదర్శి మురాహరి నరసయ్య ఉపాధ్యక్షులు శ్యామలచిన వెంకటేశ్వరు, వెంకటసుబ్బయ్య, సీతారాంపురం గ్రామ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, దాసళ్ళ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు గట్లా కృష్ణారెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు దిరిశనం హనుమారెడ్డి, మాజీ సర్పంచ్ గోరా వెంకట రంగయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ఎస్ఐ కె.మాధవరావు అధికారులు పోలీస్ సిబ్బంది గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొంటున్నారు.

## సమాచార చట్టంపై అవగాహన కలిగి ఉండాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రైతు సేవా కేంద్రంలో సమాచార హక్కు చట్టం - 2015 గురించి రైతులకు అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కెవి రమణ ఆధ్వర్యంలో మంగళ వారం జరిగింది. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఇవి రమణ మాట్లాడుతూ ప్రతి రైతు సమాచార చట్టంపై అవగాహన కలిగి ఉండాలని తగుచూచనలు తెలియజేశారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి పశుసంవర్ధక శాఖ అధికారి రాజశేఖర్ మండల విద్యాశాఖ అధికారి గుర్రం పెద్దిరాజు జీవి కృష్ణారావు, రామిరెడ్డి, రైతులు, విఏఏలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి:ఎస్ఐ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం క్రాస్‌రోడ్డు వద్ద వాహనదారులను ఎస్సై కె.మాధవరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మన వలన ఇతరులకు ఇబ్బంది కలగకుండా డ్రైవింగ్‌చేయాలని అన్నారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన పోలీసువారికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## వెలుగు ఏపీఎంగా గోపాల్ కృష్ణారెడ్డి బాధ్యతలు స్వీకరణ

పొదిలి, మేజర్‌న్యూస్: ఏపిఎంగా కర్నాట గోపాలకృష్ణారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కొనకనమిట్ల మండల ఏపిఎంగా పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఏపిఎం ఎస్.మాణిక్యరావు కొరిసపాడు మండలానికి బదిలీపై వెళ్లారు.

## మన ఇల్లు మన గౌరవంను సద్వినియోగం చేసుకోండి

పంగులూరు, మేజర్‌న్యూస్:

గతంలో ఆన్లైన్లో నమోదు చేసుకొని ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి రాజేష్ కుమార్ అన్నారు. మండల కేంద్రం జె.పంగులూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు గృహ నిర్మాణములకు సంబందించి మండల ప్రత్యేక అధికారి రాజేష్ కుమార్ అధ్యక్షతన మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమముపై సమావేశము నిర్వహించారు. ఎంపీడీవో రామాంజనేయులు మాట్లాడుతూ ఇప్పటికే ఇల్లు మంజూరైన లబ్ధిదారులు గృహ నిర్మాణము త్వరితంగా చేపట్టాలని, ఆన్లైన్లో నమోదైన కారణంగా మరోసారి భవిష్యత్తులో ఇల్లు మంజూరయ్యే అవకాశం లేదన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పన, బిల్లుల చెల్లింపులు, ఇసుక సిమెంటు సరఫరా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామాంజనేయులు, తహసిల్దార్ డి.నాగరాజారావు, లే అవుట్స్ స్పెషల్ ఆఫీసర్స్(మండల స్థాయి అధికారులు), పంచాయితీ కార్యదర్శులు , సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## మండలంలో 'పొలం పిలుస్తోంది'



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని జేబీకే పురం, చెట్టిచెర్ల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్య క్రమం నిర్వహించటం జరిగింది. మండల వ్యవసాయ అధికారిని జక్కం మెర్సీ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ తరపున నిర్వహించు కార్యక్రమాల గురించి వివరించటం జరిగింది. వ్యవసాయంలో ఆధునిక పరిజ్ఞానం ఉపయో గించి డ్రోన్ల ద్వారా పంటలపై పురుగుమందు పిచికారి చేయు విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి బీవీ రాజయ్య, జెబికే పురం సర్పంచ్ కె.వెంకట లక్ష్మమ్మ, చిట్టి చర్ల సర్పంచ్ పీవీ కృష్ణారెడ్డి ఇతర ప్రజా ప్రతినిధులు, మండల వ్యవసాయ అధికారి జక్కం మెర్సీ, వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్ఆర్ గణేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ జుబేర్, డి.నయాబ్ రసూల్, పశుసంవర్ధక శాఖ సహాయకుడు డి.రవితేజ, పట్టు పరిశ్రమ అధికారి ఏవి రంగారెడ్డి, ఉద్యానవన విస్తరణాధికారి వైసి హెచ్ శేషగిరి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## భూమనపల్లిలో 'ఇది మంచి ప్రభుత్వం'



దొనకొండ, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి లలిత సాగర్ ఆదేశాల మేరకు మండల నాయకులు వీరపల్లిని వెంకన్న చౌదరి అధ్యక్షతన మండలంలోని భూములపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వసంతరావు నాయక్ పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సుపరిపాలన ప్రజా సంక్షేమం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని పనిచేస్తూ ప్రజల మనసు గెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏడుకొండలు టిడిపి నాయకులు విప్పర్ల శేషు, మాజీ సర్పంచ్ విప్పర్ల వెంకటేశ్వర్లు, ఎర్రగుంట్ల శ్రీరామయ్య, బత్తిన రామసుబ్బయ్య, విప్పర్ల వెంకటరామయ్య, రమణయ్య, గురుకృష్ణ, తదితర నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారం కోసం 'పొలం పిలుస్తుంది'



దొనకొండ, మేజర్‌న్యూస్: రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలిస్తోందని కార్యక్రమం ప్రవేశపెట్టి రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని మం డల తెలుగు దేశంపార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వర రావు అన్నారు. మండల వ్యవసాయ అధికారి లక్ష్మీనారా యణ ఆధ్వర్యంలో మండ లంలోని ఆరవల్లిపాడు గ్రామ ంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ అను బంధ రంగాలకు చెందిన అధికారుల ను క్షేత్ర స్థాయిలో రైతులతో మమేకం చేసి వారి పంటల సమస్యకి పొలం లోనే పరిష్కారం చూపే వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ప్రవేశ పెట్టారన్నారు. రైతులకి కావాల్సిన థైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ పరికరాలని సబ్సిడీపై అందిచడానికి ప్రతిపాదనలు పంపి తెప్పించాలని అధికారులని కోరారు. రైతులతో కలిసి ప్రత్తి కంది పొగాకు పం టలని పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో మైక్రో ఇరిగేషన్ అధికారి కే.వెం కటేశ్వర్లు, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు కే.ధనరాజు పాల్గొన్నారు.

# 'ఇది మంచి ప్రభుత్వం'లో ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్: 100 రోజుల్లో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పురోగతిని వివరించేందుకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని వలేటివారిపాలెం మండలం కలవళ్ళ గ్రామంలో కందు కూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మంగ ళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటిం టికి తిరుగుతూ వంద రోజుల్లో అమలు చేసిన పథకాల ను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్దఎత్తున తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కార్యక్రమా నికి తరలివచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరు స్తున్నామని జగన్మోహన్ రెడ్డి ఏడాదికి 250 రూపాయల చొప్పున పింఛన్ పెంచితే, కూటమి ప్రభుత్వం ఒకేసారి వెయ్యి పెంచిందని చెప్పారు. అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయడం, 16 వేలకు పైగా పోస్టులతో డీఎస్సీ ప్రకటించడం, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణ పరిమితిని10 లక్షల కు పెంచడం లాంటి ఎన్నో కార్యక్రమాలను ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు అమలు చేసి ప్రజల చేత శభాష్ అనిపించుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎలాంటి కక్షపూరిత చర్యలు లేకుండా పాలన చేస్తున్నా మని ఎమ్మెల్యే వివరించారు. అక్టోబర్ నుంచి కొత్త పింఛన్లు,రేషన్ కార్డులు ఇస్తామని, గత ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా తయారైన రోడ్లను బాగు చేస్తున్నామని, జగనన్న కాలనీలు వైసీపీ నేతల జేబులు నింపడానికి తప్ప పేదలకు పనికి రాలేదని ఎమ్మెల్యే విమర్శించారు. మట్టి తోలకం,లెవెలింగ్ పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నారని, వాటికి భిన్నంగా తమ ప్రభుత్వంలో అవినీతి రహిత పాలన ఉంటుందని చెప్పారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పోస్టర్ ను ప్రజావే దికపై ఎమ్మెల్యే ఆవిష్కరించారు. వ్యవసాయం లాభసా టిగా మార్చుకునే విధంగా, వ్యవ సాయంలో ఆధునిక పద్ధతులు పాటిస్తూ, ఆధునిక పరికరాలపై అవగాహన పెంచుకోవాలని నాగేశ్వరరావు కోరారు. రైతులందరూ ఈ క్రాప్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని,కౌలు రైతు గుర్తింపు కార్డులు పొందాలని ఎమ్మెల్యే రైతులకు సూచించారు.ప్రజలను పదేపదే ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దని, అర్జీలు పెండింగ్‌లో ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధి కారులను ఆదేశి ంచారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షేక్ అబ్దుల్ హమీద్, ఎంపీడీఓ శేషు బాబు, వివిధ శాఖ ల అధికా రులు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి పెద్ద పీట



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని బుసరపల్లి గ్రామంలో జరిగిన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి 100 రోజులలో ఎన్నో పథకాలను అమలు చేసింది. ఈ గ్రామంలో సైడ్ డ్రైన్స్, సీసీ రోడ్డుస్ స్ట్రీట్ లైట్స్ అనేక సమస్యలను పరిష్కారం చేస్తాని అని అన్నారు. గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను ఎమ్మెల్యే విజయ్ కుమార్ అందచేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు మన్నం ప్రసాద్, పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, తక్కెలపాటి రమేష్, పుట్టా బ్రహ్మయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కూనంనేని శ్రీనివాసరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కూనంనేని లోకేష్, మండల తహసీల్దార్, ఎంపిడిఓ, నరసయ్య, రాజ, సింగారెడ్డి, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కుట్రలను దళితులు అర్థం చేసుకోవాలి



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: బీజేపీ కుట్రలను దళితులు అర్థం చేసుకోవాలని మాల మహానాడు జాతీయ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ మంచా నాగ మల్లేశ్వరి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా బేస్తవారిపేట మాల మహానాడు కార్యాలయంలో మంగళవారం జరిగిన కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను ఎటువంటి పరిస్థితుల్లోనైనా అడ్డుకుంటామన్నారు. సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగానికి లోబడి ఉండాలని కోరారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కల్పించిన హక్కులను కాపాడుకు నేందుకు కలిసికట్టుగా ముందుకు నడవాల్సిన అవసరం ఉందన్నారు. అన్నదమ్ముల మధ్యన చిచ్చుపెట్టి రిజర్వే షన్లను రద్దు చేసే కుట్రలో భాగంగానే వర్గీకరణ, క్రిమిలే యర్ తీర్పులు వెలువడ్డాయని తెలిపారు. బీజేపీ కుట్రలను దళితులు అర్థం చేసుకోవాలని ఉద్ఘాటించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున: పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సాయి, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మతోటి పాలు, నియోజకవర్గ అధ్యక్షుడు సూరిబాబు, మండల నాయకుడు అశోక్, ప్రభాకర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్పీ క్యాంప్ కార్యాలయం ముందు ఘోర రోడ్డు ప్రమాదం



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం ఎస్పీ క్యాంపు కార్యాలయం ముందు బాపట్ల నుండి కర్లపాలెం వెళ్లే రోడ్డులో తెల్ల ఇన్నోవా కారు ఏపీ 39 ఈ ఎస్ 4 5 4 6 నెంబర్ గల స్కూటీని వేగంగా వచ్చి గుద్దటం జరిగింది. ఈ ప్రమాదంలో స్కూటీ మీద ప్రయాణిస్తున్న దేవరకొండ వెంకటేశ్వర్లు ( 35) వృత్తిరీత్యా వంట మాస్టర్ అతని భార్య ఇద్దరు కలిసి ఉత్సవ సరుకులు తీసుకొని బాపట్ల పట్టణం నుండి జగనన్న కాలనీ (ప్రస్తుత పి ఎం ఏ వై ఎన్టీఆర్ గృహ సంకల్ప నగర్) వెళ్తుండగా గుర్తు తెలయని ఇనోవా వాహనం గుద్దటంతో అక్కడికక్కడే మృతి చెందా డు వెంకటేశ్వర్లు తన భార్య పార్వతికి తీవ్ర గాయాలయ్యాయి 108 ద్వారా బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలిం చారు. వెంకటేశ్వర్లు మృతదేహాన్ని పోస్టుమార్టం రూమ్ నందు ఉంచారు. పట్టణ పోలీసులు పార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు కారుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బూదవాడ, పులికొండ గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'



చీమకుర్తి, మేజరన్యూస్: మండలంలో బూదవాడ, పులికొండ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ననుసరించి వ్యవ సాయ, అనుబంధ శాఖల ఆధ్వర్య ంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం జరిపిన ట్లు చీమకుర్తి మండల వ్యవ సాయాధికారి డి.వి.భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ప్రతి మంగళ, బుధవారాలలో రోజుకు రెండు గ్రామాలు చొప్పున పొలం పిలు స్తోంది కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఈ కార్యక్ర మంలో మండల వ్యయసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహా యకులు, గ్రామ పశు సంవర్ధక సహయ కులు, గ్రామ మత్స్యశాఖ సహాయకులు, రైతు లు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పొమూరు, మేజర్‌న్యూస్: జాతీయ రహ దారి నిర్మాణం జరుగుతున్న సంద ర్భంగా విద్యుత్తు మరమ్మతుల నేపథ్యం లో నేడు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలు పుదల చేస్తున్నామని ఏఈ జిలాని తెలి పారు. పొమూరు పట్టణ సబ్ స్టేషన్ పరిధి లో నుచ్చుపొద పీడర్ నందు నుచ్చు పొద, ఇనిమెర్ల, తూర్పు కోడిగుడ్లపాడు, పోత వరం, జంగాలపల్లి, తిరగలదిన్నే గ్రామా లకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

# కందుకూరులో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలో శాంతి భద్రతలు, నేరాలు అసాంఘిక కార్య కలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. పట్టణ ప్రజలు ప్రశాంతంగా జీవనం సాగించాలనేదే ఎమ్మెల్యే ఆకాంక్ష. ఇటీవల కందుకూరులో జరిగిన బంగారం దొంగతనం సంఘ టనే ఇందుకు ఉదాహరణ రాబోయే నాలుగున్నర ఏళ్లు శాంతిభద్రతలు ఇలాగే అదుపులో ఉంటే వ్యాపా రులు ఇతర వర్గాల ప్రజలు ఎలాంటి భయం లేకుండా జీవించాలన్నా లక్ష్యంతో ఎమ్మెల్యే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. ఇందులో భాగంగా సీసీ కెమెరా లు పనితీరుపై దృష్టి పెట్టారు. పట్టణంలోని ప్రధాన సెంటర్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ నుంచి జరిగేలా కనెక్షన్స్ ఇచ్చారు. సీసీ కెమెరా నిర్వ హణ సమర్థవంతంగా ఉండేలా చూడాలని పోలీసు అధికారులను ఎమ్మెల్యే సూచించారు. ప్రస్తుతం ఉన్న సీసీ కెమెరాలు పూర్తిగా వినియోగంలోకి తీసుకురావా లంటే సుమారు 8 లక్షల ఖర్చు అవుతుందని అంచనా వేశారు.పట్టణ శివారు ప్రాంతాలైన ఉప్పు చెరువు, కోవు రురోడ్డు అయ్యప్ప స్వామి గుడి,మహాదేవపురం రోడ్డు, క్లబ్ రోడ్డు తదితర చోట్ల కొత్తగా సీసీ కెమెరాలు ఏర్పా టు చేయాలని నిర్ణయించారు.పట్టణమంతా నిఘా నీడలోకి వస్తే నేరగాళ్ల కదిలికలను పసిగట్టడం తోపా టు నేరం జరిగిన తర్వాత దోషులను త్వరగా పట్టుకునే వీలుంటుందని, అసాంఘిక కార్యకలాపా లకు పాల్పడే వారి ఆట కట్టించవచ్చని, పూర్తిస్థాయిలో శాంతి భద్రత లు అదుపులోకి వచ్చి ప్రజలు ప్రశాంతంగా ఉంటారన్న ముందస్తు ఆలోచనతో ఎమ్మెల్యే నాగేశ్వరరావు అడు గులు వేస్తున్నారు. రెండు రోజుల క్రితం పట్టణంలోని వ్యాపారులు ఇతర వర్గాల వారు పోలీసులతో ఎమ్మెల్యే తో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయాన్ని చర్చించారు. ఆలోచనకు సహకారం అందించాలని వ్యాపారులు విజ్ఞప్తి చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ఎమ్మెల్యే నాగేశ్వరరావు లక్ష రూపాయలు, విపిజి సుకుమార్ 50 వేలు,కా కుమాని ప్రవీణ్ 25 వేలు, చీదెళ్ళ శ్రీను అండ్ బ్రదర్స్ 10 వేలు, అరికట్ల ప్రసాద్ 10 వేలు నూకల సుబ్బారావు 10 వేలు ఎమ్మెల్యేకు అంద జేశారు.మరి కొంతమంది అందించే విరాళాలు స్వీక రించి వాటిని సద్వినియోగం చేసే బాధ్యత కొంతమంది తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.